తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

### ప్రజా సమస్యల పరిష్కార వేదికను

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 2 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.

### స్వర్ణరథంపై

## విహరించిన విఘ్ననాథుడు



కాణిపాకం, ఆగస్టు 2 ప్రభాతవార్త:

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆదివారం రాత్రి సిద్ది బుద్ధి సమేతుడైన గణనాధుడు సర్వాలంకృతుడై స్వర్ణరథంపై అధిరోహించి ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకటహర చతుర్థి రోజున రాత్రి స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో ఉదయం 9, 11 గంటలకు, సాయంత్రం 3, 5 గంటలకు సంకటహర చతుర్థి వ్రతంను నాలుగు దఫాలుగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి స్వర్ణ రథోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ది, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర ంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాల నడుమ మిరమిట్లు గొలుపే రీతిలో అలంకరించిన స్వర్ణరథంపై వుంచి మరోమారు అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో స్వామి, అమ్మవార ్లను ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ ధనపాల్, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు, రవి, అర్చకులు,వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పశువుల ఆక్రందన



**- వర్షాభావ పరిస్థితులతో తీవ్ర పశుగ్రాస కొరత**
**- వర్షాలు కురవకపోవడంతో పశువులకు కన్పించిన పచ్చదనం**
**పశువులను విక్రయించడానికి సిద్ధమైన పాడి రైతులు**

**జిల్లా వ్యాప్తంగా పశువులు పశుగ్రాసం కోసం ఆక్రందిస్తున్నాయి. జిల్లాలో సాధారణంగా మే నెలాఖరు నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభంతో వర్షాలు కురి రైతుల పంటలు, పొలాలు పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. అయితే ఈ ఏడాది ఎన్‌నినో ప్రభావంతో మే నెలాఖరు నుండి ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఓ వైపు పంటలు సాగు చేయకుండా రైతులు, మరో వైపు పశుగ్రాసం కన్పించకపోవడంతో పశువులు అల్లాడుతున్నాయి.**

చిత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా జూన్, జులై నెలల్లో ఏ మాత్రం వర్షాలు నమోదు కాకపోవడంతో ఎక్కడా పచ్చదనం అనేని కన్పించని పరిస్థితి నెలకొంది. జిల్లాలో సాధారణంగా పశుగ్రాసం కొరత ఏర్పడితే జిల్లాకు పరిసరాల్లో వున్న జిల్లాలు లేదా తమిళనాడు రాష్ట్రం నుండి పశుగ్రాసం రవాణా చేసుకుని రైతులు తమ పశువులకు గ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకునే వారు. అయితే ఈ ఏడాది మన జిల్లాతో పాటు పరిసర జిల్లాలు, పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో సైతం కరవు పరిస్థితులు ఉత్పన్నం కావడంతో అక్కడి పాడి రైతులు సైతం తమ పశువులకు గ్రాసం కోసం అల్లాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తీవ్ర కరువులో వున్న మన జిల్లాకు పశుగ్రాసం ఎలా సరఫరా చేయగలుగుతామని వారు నిట్టూర్పు విడుస్తున్నారు. పశుగ్రాసం వ్యాపారం చేసే కొంతమంది వ్యాపారులు పశుగ్రాసం ఎక్కడ లభ్యం అవుతుందో అక్కడి నుండి లారీల్లో లోడ్లు వేసుకుని జిల్లాకు వచ్చిన ఒక కట్ట పశుగ్రాసం ఇది వరకు రూ.150కు పాడి రైతులకు విక్రయించేవారు. అయితే ప్రస్తుతం జిల్లాలోని రైతులకు ఒక కట్ట పశుగ్రాసం రూ.220 చెల్లించినా లభ్యంకాని పరిస్థితి నెలకొంది. మరోవైపు జూన్ నెల నుండి జిల్లా వ్యాప్తంగా వర్షాలు నమోదు అయితే రైతుల పంట పొలాలతో పాటు బీడు భూములు, చెరువు గట్లు, గుట్టలు, కొండ ప్రాంతాలు, పరుంబోకు స్థలాల్లో విపరీతంగా పచ్చగడ్డి పెరిగేది. వర్షాకాలంలో ప్రతి రైతు తమ పశువులను చెరువు గట్లు, గుట్టలు, కొండ ప్రాంతాల్లో ఉదయం విడిచిపెట్టి సాయంత్రం తీసుకువచ్చేవారు. పశువులు ఉదయం నుండి సాయంత్రం వరకు అవసరమైన మేరకు పచ్చి గడ్డిని భుజించేవి. అయితే ఈ రెండు నెలలుగా వర్షాలు లేకపోవడంతో రైతుల పంట పొలాలతో పాటు బీడు భూములు, చెరువు గట్లు, గుట్టలు, కొంత ప్రాంతాల్లో పచ్చ గడ్డి కన్పించని పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో పశుగ్రాసం కొరత రోజు రోజుకు తీవ్ర రూపం దాల్చుతుండటంతో పాడి రైతులతో పాటు గొర్రెలు, మేకలు పెంచుతున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో పశుగ్రాసం సమస్య తీవ్రంగా వుండి పాడి రైతులు గ్రాసం కోసం అల్లాడుతున్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి పశుగ్రాసం కొరత సమస్యను అధికమించడానికి చర్యలు తీసుకోవాల్సి న పశుసంవర్ధకశాఖ ఈ విషయంపై ఇప్పటి వరకు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పశుసంవర్ధకశాఖ పశుగ్రాసం కొరతపై తీసుకోవాల్సి న చర్యలపై ఒక నివేదికను మాత్రం సిద్ధం చేసినట్లు తెలిసింది. అయితే పశుగ్రాసం సమస్యను కట్టడి చేయడానికి తీసుకో వాల్సి న చర్యలు ఎప్పటి నుండి అమలు చేయాలి అనే విషయంపై పశు సంవర్ధకశాఖకు స్పష్టత లేదు. జిల్లాలో బంగారుపాళ్యం, గంగవరం, గుడిపల్లి, పులిచెర్ల, నింద్ర, నగరి, రొంపిచెర్ల తదితర మండలాల్లో పశుగ్రాసం కొరత తీవ్రంగా వుండగా కుప్పం, బైరెడ్డిపల్లి, చిత్తూరు రూరల్, యాదమరి, జిడినెల్లూరు, వెదురుకుప్పం, ఎస్ఆర్‌పురం తదితర మండలాల్లో పశుగ్రాసం లభ్యం అయ్యే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ఆగస్టు నెలలో భారీ వర్షాలు నమోదైతే పశుగ్రాసం కొరత మాయం అయ్యే పరిస్థితి వుంటుది. ఒకవేళ ఆగస్టు నెలలో వర్షాలు కురకపోతే పాడి రైతులు తమ వద్ద వున్న పశువులను తక్కువ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవాల్సి న పరిస్థితి నెలకొనే అవకాశం వుంటుంది. ఈ పరిస్థితుల్లో పశుసంవర్ధకశాఖ పాడి రైతుల వద్ద వున్న పశువులకు పశుగ్రాసం కొరత లేకుండా చేయడానికి చర్యలుతీసుకోవాల్సి న అవసరం వుంది.

## ఘనంగా శ్రీ సుబ్రమణ్యస్వామి ఉత్సవాలు

### జనసంద్రంగా వానగుట్టపల్లి..

### కావళ్లతో లారీల్లో భక్తుల విన్యాసాలు!!





కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని వానగుట్టపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యస్వామి ఆడికృతిక ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సమీపంలోని ఆలయంలో స్వామివారికి ఈ సందర్భంగా విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం నుంచే గ్రామానికి వివిధ ప్రాంతాలనుంచి భకు_లు అధిక సంఖ్యలో చేరుకున్నారు. తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు గుండు లాగడం, నోటికి, వీపుకు కొక్కీలు, శూలాలు తగిలించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు లారీలో సెడేల్‌మానుకు కొక్కీలతో వేలాడుతూ వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. హారోరహరా వేల్ మురుగా అంటూ గ్రామం శ్రీ సుబ్రమణ్యస్వామి నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్‌తో పాటు స్థానిక నేతలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# సంస్థాగత పదవులివ్వరా!?

### -సీనియర్లను ఊరిస్తున్న నామినేటెడ్ పదవులు



ప్రభాతవార్త-తిరుపతి:

టిడిపి కూటమి ప్రభుత్వానికి రెండేళ్ళు గడచిపోతున్నా తిరుపతి నియోజకవర్గంతోబాటు పలు నియోజకవర్గాల్లో సంస్థాగత పదవులు కూడా కట్టబెట్టలేని దుస్థితిలో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు పనితీరు మారింది. పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కీలక నేతలకు,కార్యకర్తలకు పదవులు ఇవ్వడానికి జరుగుతున్న తాతారం పై పార్టీ శ్రేణులు అసంతృప్తిలో ఉన్నారు. పార్టీ ఇంటింటి కార్యక్రమం చేపడుతున్నా కొందరు నేతలు, కార్యకర్తలు అస్సలు జాడ లేకపోతున్నారనేది విస్మయం కలిగిస్తోంది. రెండేళ్ళ కూటమి ప్రభుత్వం పనితీరు, ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి చెప్పాలని ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మొదలైంది. అయితే ఇప్పటికీ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మొక్కుబడిగా సాగుతుందనే విమర్శలు లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళే ముందు పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయకుంటే పార్టీ శ్రేణులు ఎందుకు పనిచేస్తామనే ఆవేదన వెలిబుస్తున్నారు. ఇప్పటికే ప్రజల్లో కూడా కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదే సమయంలో ఇంటింటికి తెలుగుదేశం కూడా అధిష్టానం ఆదేశాలతో చేపడుతూమమ అనిపించేస్తున్నారనేది జనంలో కూడా చర్చ. ఇంకా పార్టీలో నాలుగుదశాబ్ధాలుగా పనిచేస్తున్న నేతలు, పార్టీశ్రేణులు కూడా నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఇప్పటికీ తమ అధినేతల వద్దకెళ్ళి స్వయంగా కలవడం, వారివారి స్థాయిలో పనితీరును కాగితాల రూపంలో తెలియజేయడం జరుగుతోంది.సిఎం సొంత జిల్లాలో పార్టీకి కష్టపడిన వారిని పక్కనపెట్టి పార్టీకి వలసవచ్చిన వారికి అందలం ఎక్కించడంతో అసలైన నేతలను సంతృప్తి పరచలేక పోతున్నారు.ఇప్పటికే తిరుపతి జిల్లాతోబాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీగా నామినేటెడ్ పదవులు భర్తీచేసిన ప్రభుత్వం "తాంబూలిచ్చేశాం... తన్నుకుచావండి"అనేరీతిలో అసలైన వారిని విస్మరించారనే వాదనలు వినిపిస్తున్నాయి. టిడిపి ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న చోట 60శాతంమందికి, జనసేన 30శాతంమందికి, బిజెపి 10శాతం మందికి పదవులు అంటూ ఇప్పటికే అధినేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తేల్చిచెప్పేశారు. తిరుపతిలో దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసినవారికి, కష్టకాలంలో పార్టీని వెన్నంటే ఉన్న వారికి రెండేళ్ళు దాటిపోతూన్నా ఎంతవరకు న్యాయం చేస్తారనేది ఇప్పుడు ఆశతో చూస్తున్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై జిల్లావ్యాప్తంగా డ్రోన్ నిఘా

### - నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతికత



తిరుపతి క్రైం, ఆగస్టు 2, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే మిమ్మల్ని డ్రోన్ వెంబడిస్తుందని తిరుపతి ఎస్‌పి సుబ్బారాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్పీ నేరపూరిత ఆలోచన కలిగిన వారిని ఉద్దేశిస్తూ ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలపైనా ఉపేక్షించేది లేదని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిరంతర నిఘా కొనసాగిస్తామన్నారు. ఈ చర్యల్లో భాగంగా డ్రోన్ కెమెరాల ద్వారా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాలు, గంజాయి సాగుకు అవకాశం ఉన్న ప్రాంతాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక వైమానిక నిఘా నిర్వహిస్తున్నామన్నారు. భూమిపై పోలీసు బృందాల తనిఖీలతో పాటు డ్రోన్ పర్యవేక్షణను సమన్వయం చేయడం ద్వారా చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రారంభ దశలోనే గుర్తించి వెంటనే అడ్డుకునే చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గంజాయి సాగు, గంజాయి రవాణా, అక్రమ మద్యం తయారీ, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిలో పాల్గొనే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా ఉపేక్షించబోమని తెలిపారు.

# ఆడికృత్తిక మహోత్సవాలకు దక్షిణ కైలాసం ముస్తాబు

శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంలో మరో పండగకు సిద్దమౌతుంది. నెల నెలా ఓ ఉత్సవంను శ్రీకాళహస్తీశ్వరాలయం పర్యవేక్షణలో నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో ఇటీవలే ద్రౌపదీసమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా విజయవంతం చేసిన అధికారులు విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయ ఇఓ బికె వెంకటేశులుకు ఇది మొదటి ఉత్సవం కాబట్టి ఇరువురు ఈ ఉత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించుటకు ఎలాంటి వివాదాలు విమర్శలు,ఆరోపణలకు అవకాశం లేకుండా ఆడికృత్తిక మహోత్సవాలకు ముస్తాబు చేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా స్థానిక శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో పలు అబివృద్దికార్యక్రమాల్ని రూపకల్పన చేసారు. వాటిని అమలు చేస్తున్నారు. సిఐ వెంకటేశ్ సారథ్యంలో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

### ఉత్సవాలకు ఏర్పాట్లు

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబు అగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద ఆదివారం ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించిన తరువాత ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలైన ఈనెల 5వ తేదీ నుంచి 9 వరకు



జరుగుతాయి. ఈనేపధ్యంలో ప్రధాన ఉత్సవాలైన ఈనెల 5న భరణి, 6 గురువారం ఆడికృత్తిక, 7 శుక్రవారం తెప్పోత్సవం, 8 శనివారం కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ ఆదివారం తెలిపారు.

### దర్శనానికి వన్ వే ఏర్పాట్లు:

ఇప్పటికే ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లుచేస్తున్నామని చైర్మెన్ సాయిప్రసాద్ వివరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆర్టీసి బస్టాండు వెళ్ళేమార్గంలోని పూలదుకాణాల సమీపంలో ఉన్న మెట్లమార్గం ద్వారా వెళ్లాల్సి ఉండగా బాబుఅగ్రహారం వద్ద ఉన్న మెట్ల వద్ద నుంచి దర్శనం చేసుకున్న భక్తులు వచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఆలయంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఇక ఆడికృత్తిక మహోత్సవం పక్కరోజున నారదపుష్కరిణిలో జరిగే స్వామివారి తెప్పోత్సవానికి కోనేరులో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినపైపులు, ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఇఇ శ్రీనివాసులు రాజు,పర్యవేక్షణలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక కోనేరులో తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేస్తున్నారు. ప్రత్యేక స్నానపు గదులుతో పాటు తలనీలాలు సమర్పించేందుకు వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు స్నానపుగదులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబుచేశారు. భరణి నుంచే భక్తులు కావళ్ళతో మొక్కులు తీర్చుకోవడానికి వస్తారు కాబట్టి ఏర్పాట్లును ముమ్మరం చేయాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. ప్రధాన ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సి న బాధ్యత అటు ఆలయాధికారులు, ఇటు పోలీసులపై ఉంది. ఓప్రణాళికతో ముందుకెళితేనే అది సాధ్యమవుతుందని పలువురు పేర్కొంటున్నారు.ఎప్పటికప్పుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఇఓ బికె వెంకటేశులు ఇంజనీరింగ్ అధికారులు చర్చిస్తున్నారు.

## యాగపూజలు: ప్రాకారోత్సవం





శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని చెంగల్వరాయ స్వామి అలయంలో జరుగుతున్న అడి నెల మహోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలోని యాగశాలలో పూజలు నిర్వహించారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ సారధ్యంలో యాగశాలలో కలశ స్థాపన గావించారు. ఉత్సవాల సందర్బంగా ఆలయంలోని ఈశాన్య మూల వెలసిన యాగశాలలో కలశ స్థాపన ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సుబ్రమణ్యం స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ధార్మిక కార్యక్రమాలు సాగుతున్నాయి.ఆదివారం రాత్రి యాగశాలలో కలశ స్థాపన గావించారు. స్థానిక సంప్రదాయం మేరకు పూజలు నిర్వహించారు. హారతులిచ్చారు.

### వెండి అంబారిపై ప్రాకారోత్సవం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాల్లో ఉదయం రాత్రి గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి వల్లిదేవసేన సమేత కుమారస్వామి వెండి పల్లకిలో భక్తులకు దర్శనమివాల్సి ఉంది. అయితే స్థానిక ఆచారం మేరకు నాలుగుమాడావీధుల్లో ఎవరైనా చనిపోతే ఉత్సవం జరగదు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి గ్రామోత్సవానికి అన్ని ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్లను అలంకారమండపంలో వెండి అంబారిలో ప్రతి ష్టించారు. నాలుగుమాడావీధుల్లో ఎవరో చనిపోవటంతో గ్రామోత్సరం రద్దు అయ్యింది. దాంతో అధికారులు 'ప్రాకారోత్సవంగా ' నిర్వహించారు.ఈ ఉత్సవంలో స్వామి అమ్మవార్ల అంబారిని మోయటానికి భక్తులు పోటీ పడ్డారు. ఉత్సవంతో పాటు కుమారస్వామి ఆలయ చైర్మెన్ నెమళ్ళురు బుజ్జి,ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, అర్చకులు పాల్గొన్నారు.

# డ్రింక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**- 7 నెలల్లో 771 మందికి రూ.77.10 లక్షల జరిమానా విధింపు**



**చిత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారి దూల తీరుతుంది. మద్యం సేవించి వాహనాలు నడపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వారి నుండి పోలీసులు భారీ జరిమానాలు వసూలు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడితే మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి వాహనంను సీజ్ చేస్తున్న పోలీసులు ఆపై మరుసటి రోజు మద్యం సేవించిన వ్యక్తిని కోర్టుకు హాజరుపరుస్తున్నారు. కేసు పూర్వపరాలను న్యాయస్థానం విచారంచి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తికి మొదటి తప్పుగా భావించి న్యాయస్థానం రూ.10 వేల జరిమానా విధిస్తోంది. ఇలా ఈ ఏడు నెలల కాలంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వ్యక్తులు భారీగానే మూల్యం చెల్లించుకున్నారు. 2026 జనవరి నుండి జులై నెల వరకు అంటే ఈ ఏడు నెలల వ్యవధిలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు 771 మంది ద్విచక్ర వాహనదారులను మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి పోలీసులు కోర్టుకు హాజరు పరిస్తే కోర్టు పూర్వపరాలను పరిశీలించి ఒకొక్కరికి రూ.10 వేలు చొప్పున 771 మందికి రూ.77.10 లక్షల జరిమానా విధించింది.

**మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు**

**- ఎస్పీ తుషార్ డూడి హెచ్చరిక**

జిల్లాలో ఎక్కడైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్ డూడి పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడుపడం ఒక వ్యక్తిగత తప్పిదం మాత్రమే కాదని, అది కుటుంబాలను శాశ్వత విషాదంలోకి నెట్టే ప్రమాదకర చర్య అన్నారు. క్షణిక ఆనందం కోసం తీసుకునే నిర్లక్ష్య నిర్ణయం జీవితాంతం పశ్చాత్తాపానికి కారణం అవుతుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడుపడం ద్వారా రోడ్డు ప్రమాదం సంభవించే అవకాశం గణనీయంగా పెరుగుతుందన్నారు. మద్యం మత్తులో వాహనం నడుపడం వల్ల వాహనంపై నియంత్రణ కోల్పోవడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తగ్గిపోవడం, ప్రమాదాలను ముందస్తుగా గుర్తించి స్పందించే సమయం ఆలస్యమవడం వంటి కారణాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, పట్టణ ప్రాంతాలు, ప్రమాదాలకు ఆస్కారం వున్న ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఎలాంటి రాజీ వుండదని, ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో వుంచుకుని ప్రత్యేక తనిఖీలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని ఎస్పీ తుషార్ డూడి స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రజలందరు రోడ్డు భద్రతా నిబంధనలను పక్కాగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మద్యం సేవించిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలను నడపవద్దని ఎస్పీ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** కుప్పం లయన్స్‌క్లబ్ ఆఫ్ వారియర్స్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఇండక్షన్ ఆఫీసర్ లయన్ శశిఖురానా, మాజీ ఇంటర్నేషనల్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ లయన్ విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పిజి సెల్వం, కార్యదర్శిగా చరణ్, కోశాధికారిగా నితిన్‌కుమార్, సభ్యులుగా డాక్టర్ సాహిత్య రఘు, పళని ఎన్నికయ్యారు. రీజనల్ ఛైర్‌పర్సన్ లోకేష్, జోనల్ ఛైర్‌పర్సన్ తమీమ్ ఖాన్, మాజీ ఛైర్‌పర్సన్ గంగాధర్, హోస్ట్ కమిటీ ఛైర్మన్ ప్రసాద్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో కెఇసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్, సుబ్రమణ్యంలకు ప్రత్యేక సేవా పురస్కారాలు అ ందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, సభ్యులు డాక్టర్ సుదర్శన్, శివ, లెనిన్, సెంధిల్‌కుమార్, సుబ్రమ ణ్యం, జయరాంనాయుడు, రవీంద్రనాథ్, ఏకాంబరం, డాక్టర్ మంజునాథ్ పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- కడ పి.డి. వికాస్ మర్మత్**



**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం మండల కార్యాలయంలో ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శిగా థామస్ విజయ్



**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** వైకాపా రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా రామకుప్పం మండలం బళ్ల గ్రామంకు చెందిన థామస్ విజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ థామస్ విజయ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా విజ య్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పార్టీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## 5న పాలిటెక్నిక్ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త**

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఫస్టియర్ పాలిటెక్నిక్ కోర్సులకు ఈనెల 5న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు తెలిపారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సివిల్, మెకానికల్, ఇసిఇ, ట్రిపుల్‌ఇ, సిఎస్ఇ విభాగాల్లో కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నారు. అభ్యర్థులు పదవ తరగతి ధృవీకరణ పత్రం, 4-10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, టిసి, కులధృవీకరణపత్రాలతో రావాలన్నారు. వివరాలకు 9542423396నెంబరును సంప్రదించాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంతో ప్రజలకు అభివృద్ధి..సంక్షేమం

**- కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్**



**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనతో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలు అందుతున్నాయని వన్నియకు లక్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ పేర్కొ న్నా రు.ఆదివారంమున్సిపల్‌పరిధి బూత్ నెం167లో ఇంటింటికి తెదేపా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాలు కరపత్రాలను అందించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి దేవా, బూత్ ఇన్‌చార్జ్ లోకేష్ బాబు,మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ సూర్యప్రకాష్, నేతలు రాజా, మల్లయ్య నాయుడు,సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజా మరుగుదొడ్ల నిర్మాణంకు స్థల పరిశీలన



**కుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** మండలంలోని మల్లానూరు గ్రామ పంచాయతీలో ప్రజల సౌకర్యార్థం ప్రజా మరుగుదొడ్ల నిర్మాణంకు నేతలు స్థల పరిశీలన చేశారు. వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు మల్లానూరుకు వస్తుంటారని వీరి సౌకర్యార్థం సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణంకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కో ఇన్‌చార్జ్ విభూషణ్, నేతలు దామోదర్, రమేష్, రాజ్‌కుమార్, వెంకటేష్, ప్రకాష్, చిన్నదొరై పాల్గొన్నారు.



## ఉచిత కంటివైద్య శిబిరం విజయవంతం

**బైరెడ్డిపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త** స్థానిక జడ్పీహైస్కూల్‌లో ఆదివారం మహతి ఫౌండేషన్, కుప్పం పిఇఎస్ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మొత్తం 43మందికి వైద్యులు కంటిపరీక్షలు నిర్వహించి 11 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. శిబిరంకు హాజరైన వారికి మహతి ఫౌండేషన్ నిర్వాహకులు భోజన వసతి కల్పించారు.

## కొమ్మనవారిపల్లెలో ఇంటింటికీ తెలుగుదేశం



**పుల్లంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త** మండల పరిధిలోని కొమ్మనవారిపల్లె పంచాయతీలోని అరుంధతి వాడలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ బాధ్యుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయు డు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం మీ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు రాబోవు రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి రావలసిన ప్రభుత్వ పథకాలను కచ్చితంగా అందే విధంగా ప్రణాళికను చేస్తున్నామన్నారు ఆయా గ్రామాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా వారి సమస్యలను తెలిపినట్లైతే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు గ్రామాల్లోని వీధుల్లో విద్యుత్ దీపాలు, రోడ్ల సమస్యలను ఉన్నట్లయితే తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి

## హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు.. సామగ్రి పంపిణీ



**శాంతిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రి ఆదేశాలతో ఆదివారం రాళ్లబూదుగూరులోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులకు దుప్పట్లు, టవళ్లు, నైట్ డ్రస్సులు, షూ, సాక్సులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యూనిట్ ఇన్‌చార్జ్ మణి మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు జయరాజ్, ఎంఆర్ నారాయణ,బిఎంకుమార్ పాల్గొన్నారు.

## హామీల అమలు ఘనత సిఎం చంద్రబాబుదే

**- యూనిట్ ఇన్‌చార్జ్ ఎల్.జయరాంరెడ్డి**



**శాంతిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఘనత సిఎం చంద్రబాబు నాయుడేనని యూనిట్ ఇన్‌చార్జ్ ఎల్.జయరాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బూత్ నెం 13 బడుగుమాకులపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. హామీ ఇవ్వని పథకాలు సైతం ప్రజలకు అందిస్తున్నారన్నారు. కుప్పంకు కృష్ణాజలాలు, పరిశ్రమలు తెచ్చారన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు తమకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** పజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను ఎస్పీ తుషార్ డూడి దృష్టికి తీసుకెళ్తే ఆయన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోనున్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- కలెక్టర్ సుమిత్‌కుమార్**



**చిత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌లతో పాటు జిల్లా అధికారులు అందరు హాజరు అవుతాయని ప్రజలు తమ సమస్యలను ఈ వేదిక దృష్టికి తీసుకువస్తే అందుకు సంబంధించిన అధికారులు అక్కడే అందుబాటులో వుండటంతో సత్వరం సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సోమవారం సంబంధిత అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి ఆ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరంసమస్యలనుపరిష్కరించడానికిచర్యలుతీసుకోవాలనికలెక్టర్‌సుమిత్‌కుమార్‌అధికారులనుఆదేశించారు.

## తెలుగు నాటక రంగ దిగ్గజం బళ్ళారి రాఘవ

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్**



**చిత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రఖ్యాత తెలుగు నాటక రంగ దిగ్గజం, సంఘ సంస్కర్త బళ్ళారి రాఘవ అని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని వివేకానందభవన్ ఆవరణలో ఆదివారం బళ్ళారి రాఘవ జయంతి పురస్కరించుకుని డిఆర్ఓ మోహన్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మోహన్‌కుమార్ మాట్లాడుతూ బళ్ళారి రాఘవ 1880 ఆగస్టు 2న అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో జన్మించారని, అతని పూర్తి పేరు తాడిపత్రి రాఘవాచార్యులని, ఆయన తల్లిదండ్రులు శేషమ్మ, నరసింహాచారి అని తెలిపారు. బళ్ళారి రాఘవ పుట్టకముందే బళ్ళారిలో బసప్ప అన్న ఆధ్యాత్మిక గురువు ఆశీస్సులు తీసుకున్నారని, ఆ వెంటనే పుట్టిన బిడ్డ కావడంతో రాఘవకు మొదట బసప్ప అని పేరు పెట్టారని అయితే కాలక్రమేణా వైష్ణవ సంప్రదాయానుసారం రాఘవాచార్యులు అనే పేరు స్థిరపడిందన్నారు. బళ్ళారిలోని వార్డ్ లా కళాశాలలో ఎఫ్ఎ, మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో బిఎను బళ్ళారి రాఘవ పూర్తి చేశారన్నారు. ఆయనకు నాటకాలపై ప్రత్యేక అభిమానం వుండటంతో బళ్ళారి రాఘవ నాటక ప్రదర్శనను చూడటం ఒక అద్భుతమైన అనుభూతి అని అప్పటి కళాప్రియులు చెప్పుకునేవారన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఆఫీసర్ ఎంఎ నరేంద్రకుమార్, టూరిజం మేనేజర్ గౌరి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల కన్నా ప్రజాసేవకే ప్రాధాన్యత

**- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల**



**చిత్తూరురూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** చిత్తూరులోని ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని, మంచి చేస్తారనే ఉద్దేశంతోనే పద వులు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. ఆదివారం చిత్తూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల వవారికి సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఆర్యవైశ్యులకు ఆలయ చైర్మన్‌గా అవకాశం కల్పించడం జరిగిందని, ఈ విషయంలో కూడా కొంతమంది విద్వేషాలు రెచ్చగొట్టారని వారికి రాజకీయం తప్ప ప్రజల సమస్యలు, ప్రజల సేవ పట్టదన్నారు. ప్రజలకు మంచి చేసే వారికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకొని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సాక్షిగా మాట్లాడుతున్నానని రాజకీయాల కన్న ప్రజాసేవకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు మంచి చేయాలని ఆలోచనే నన్ను రాజకీయాల్లోకి వచ్చేలా చేసిందని, కానీ చిత్తూరులో కొంతమంది అదే పనిగా రాజకీయాలు చేస్తూ ప్రజలకు మంచి జరగకుండా కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఎన్ని విమర్శలు చేసినా ప్రజలకు మంచి చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతానని స్పష్టం చేసారు. అనంతరం ఆర్యవైశ్యసంఘం ఆధ్వరనయంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, శ్రీదుర్గమ్మ దేవస్థానం చైర్మెన్ బాబురావు,కూటమి నాయకులు త్యాగరాజన్, సికె లావణ్య, చంద్రప్రకాష్, ఆర్యవైశ్యసంఘ నాయకులు పాల్గొన్నారు

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఇంటింటికి ఎమ్మెల్యే



**చిత్తూరురూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమపథకాలను వివరిస్తూ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కూటమినాయ కులతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసారు. ఆదివారం ఎమ్మెల్యే చిత్తూరు నగరపాలక పరిధిలోని 1వ వార్డు జికెనగర్‌లో రెండేళ్ల ప్రభుత్వపాలన ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగనంతగా అభివృద్ధిపనులు జరుగుతున్నాయని, అర్హులైన వారందరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయని వివరించారు. అలాగే స్థానికుల కోరిక మేరకు జికెనగర్‌లో కాలువలు,రోడ్డు నిర్మిస్తామని హామి ఇచ్చారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిపార్టీకి మద్దతుగా నిలవాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, పెద్దఎత్తున స్వాగతం పలికారు. కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారిహేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజన్, కూటమినాయకులు చంద్రప్రకాష్, సికె లావణ్య, షణ్ముగం, కాజూరు బాలాజీ, లోకేష్‌రెడ్డి, నరేష్ వెంకటేష్, లీలావతి, ప్రతిభ, నవీన్, డివిజన్, బూత్‌ఇన్‌ఛార్జీలు తెదేపా కమిటీల సభ్యులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ ధరఖాస్తు గడువు పొడిగింపు

**పలమనేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

జవహర్ నవోదయ విద్యాల యాల్లో 2027-28 విద్యా సంవత్సరానికి 6వతరగతి ప్రవేశాల కోసం ధరఖాస్తుల గ డువు పొడిగిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జెఎన్‌వీఎస్‌టి -2027 ఆన్‌లైన్ ధరఖాస్తుల గడువును ఈ నెల 7 వరకు పొడిగిం చారు. ప్రస్తుతం 5వ తరగతి చదవుతున్న అర్హులైన విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవచ్చు. ఆసక్తి గల విద్యార్థులు నవోదయ విద్యాసమితి అధికారి వెబ్‌సెట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ ధరఖాస్తులను సమర్పించాలి. గడువు దగ్గర పడుతుండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు అలస్యం చేయకుండా ధరఖాస్తు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల ధడియం రామ్మూర్తి అవార్డు ప్రదానం

**మంచి సాహిత్యమే సమాజానికి పునాది, అవార్డు గ్రహీత చలంకోట బురుజు మునస్వామి**



**పలమనేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మంచి సాహిత్యమే సమాజానికి పునాది అని ప్రముఖ కవి, భాషా సేవకుడు చలం కోట బురుజు మునస్వామి అన్నారు. ఆదివారం స్థానిక కళామందిరంలో జరిగిన సన్మాన సభలో ప్రముఖ సంఘ సేవకుడు. భాషా కోవిదుడు, కవి ఉప్పలపాటి ధడియం రామూర్తి స్మారక అవార్డుతో పాటు రూ.10 వేల నగదును ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి సాహిత్యం సమాజ అభ్యున్నతికి దోహదపడుతుందని మానవ వికాసానికి సాహిత్యం పునాదిలాంటిదని కొనియాడారు. అవార్డు వ్యవస్థాపకులు డా.ఉప్పల ధడియం వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే ప్రవచనాలు చలం కోట బురుజు మునస్వామి వెలువరించారని ప్రాచీన అధునిక సాహిత్యం పట్ల అవగాహనతో రచనలు చేస్తున్న కవిగా నిరంతర కృషిని గౌరవించి ఈ అవార్డు ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షుడు తులసినాథంనాయుడు, కార్యదర్శి పుష్ప, పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్.మాధవ్, అధ్యక్షుడు పలమనేరు బాలాజీ, సమన్వయ కర్త జొన్నవిత్తుల శ్రీ రామచంద్రమూర్తి, సాహితీ వేత్తలు టిఎస్ఎ కృష్ణమూర్తి, కరణం విద్యాసాగర్, మాలేపట్టు పురుషోత్తమాచారి. గిరిధరమూర్తి, దోర్నాదుల సిద్దార్థ, డా.చంద్రశేఖర్. శ్రీపురంసీతారామయ్య,వల్లేరుహరినాయుడు,ప్రముఖఅవధాని మల్లెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై ఒంటరి ఏనుగు దాడులు



**రామకుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** మండలంలోని ఎస్ గొల్లపల్లి, జీడిమకులపల్లి గ్రామ సమీపంలో ఒంటరి ఏనుగు వరి, మామిడి తోటలో కొమ్మలను విరిచి కాయలను ఆరగించింది. శనివారం రాత్రి అటవీ ప్రాంతం నుంచి రైతుల పండిస్తున్న పంటలపై తిన్నంత తిని తొక్కి నాశనం చేసింది. అటవీ గ్రామ శివార్లలో సంచరిస్తూ అందిన కాటికి పంటలను తినేస్తూ రైతులకు నిరాశనే మిగిలిస్తున్నాయి. బావి బోర్లలో అరకురా నీటితో పంటలు సాగు చేస్తుంటే ఏనుగులు విరివిరిగా పంటలను ధ్వంసం చేస్తున్నాయి. రైతులు పంట పొలాల వైపు వెళ్లేందుకు జంతుతున్నారు. ఏనుగుల సంచారానికి ఉన్నతాధికారులు అడ్డుకట్ట వేయాలని రైతుల కోరుతున్నారు.

## ఘనంగా గంగమాంబ వార్షికోత్సవాలు



**రామకుప్పం, ఆగస్టు 2 ప్రభాతవార్త** మండల కేంద్రంలో గంగమ్మ వార్షికోత్స వాలను నిర్వాహకులు వై భ వంగానిర్వ హిస్తు న్నారు. ఆదివారం అభిషేకం అలంకరణ చేసి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. సోమవారం అగ్నిగుండం, పచ్చి గరిగ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కలు తీచ్చుకోవాలన్నారు.

## తెదేపా పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు మైఖేల్‌కు ఘననివాళులు



**చిత్తూరు రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** చిత్తూరు రూరల్‌మండలం మాజీ జడ్పీటిసి, చిత్తూరు తెదేపా పార్లమెంటరీ జిల్లాఉపాధ్యక్షుడు కె మైఖేల్‌కు చిత్తూరుఎమ్మెల్యే ఘనని వాళు లర్పించారు. ఆదివారం గువ్వకల్లులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిర నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘననివాళులర్పించారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిర్వహించే పాదయాత్రలో

**అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం- జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు**



**చిత్తూరుహెల్త్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** కేంద్రంలోని ప్రధాని మోడి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మార్పు కోసం చేపట్టే పాదయాత్ర జయప్రదం కావాలని కాంక్షిస్తూ ఆదివారం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.నాగరాజు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రధాని మోడి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నప్పటికీ దేశంలోని సామాన్య ప్రజల పరిస్థితుల్లో ఏ మాత్రం మార్పు లేదని ధ్వజమెత్తారు. అధిక ధరలకు అదుపు చేయాలని, ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికగా పూర్తి చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దళితులు, ఆదివాసులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అదుపు చేయాలని, నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తూరు, నగరి, జిడినెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో పాదయాత్ర నిర్వహించి ప్రధాని మోడి విధానాలను ఎండగట్టడానికి సిపిఐ కార్యకర్తలు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరిచంద్ర, విసి గోపినాథ్,కె.విజయగౌరి,రమాదేవి,కె.మణి, ఎస్.గుర్రప్ప, బి.కుమారి, ఎ.జమిలాబీ తదితరులు పాల్గొన్నారు.

3CTR 3:3CTR 3.qxd 8/2/2026 10:45 PM Page 1



# గాంధీనగర్‌లో గడప గడపకు టిడిపి

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

రైల్వే కోడూరు పట్టణంలోని గాంధీనగర్‌లో మైనార్టీ నాయకుడు పఠాన్ మౌలా, మహిళా నాయకురాలు ముంతాజ్ మెహతాజ్ బేగంల ఆధ్వర్యంలో గడపగడపకు టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో టిడిపి చేసిన అభివృద్ధిని అన్ని కుటుంబాలకు వివరించేయాలని ముఖ్య ఉద్దేశంతో,కరపత్రాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా కూటమి వచ్చిన సందర్భంలో రాష్ట్రంలో సుభిక్ష పాలన, అభివృద్ధి, పెట్టుబడులు తదితర కార్యక్రమాలు ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రాజు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌రోడ్డులో నిరుపయోగంగా ఫారెస్ట్ క్వార్టర్స్

అభివృద్ధిలోకి తేవాలంటూ విమర్శలు

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ఫారెస్ట్ క్వార్టర్స్ ఎంతో కాలంగా నిర్మించి నిరుపయోగంగా ఉన్నాయని పట్టణంలో భారీగా విమర్శలు ఉన్నాయి. అయితే కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో కొంతమంది ఆక్రమించుకుని ముందు భాగాన వ్యాపారాలు నిర్వహించడం పరిపాటిగా మారిపోయింది. అయితే సంబంధిత ఫారెస్ట్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుంది. అప్పట్లో లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా సిబ్బందికి క్వాటర్స్ నిర్మించడం, అది నిరుపయోగంగా ఉండడం అత్యంత విమర్శాత్మకమైన విషయమని కొంతమంది స్థానికులు చర్చిస్తున్నారు. ఆర్ఎస్ రోడ్డులో ఉన్న ఈ క్వార్టర్స్ ఎవరు నివాసాలు ఉండకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పట్టణ నడిబొడ్డులో ఈ నిర్మాణాలు ఉండగా క్వాటర్స్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కొంతమంది వ్యాపార లు పెట్టి బిజినెస్ చేయడం ఎంతో కాలంగా జరుగుతుందని దీనిపై సంబంధిత అటవీశాఖ అధికారులు చొరవ చూపి క్వార్టర్స్ ను అభివృద్ధి లోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

## మద్యం తాగద్దు... వాహనం నడపొద్దు:: సీఐ

**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త**



రైల్వే కోడూరు పట్టణంలోని వాహనదారులు మద్యం తాగకుండా వాహనాలను నడపాలని మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తామని రైల్వే కోడూరు సిఐ చంద్రశేఖర్ వాహనదారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు వాహనదారులను తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని కడప నేషనల్ హైవే లోని రోషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వలన డ్రైవర్ మాత్రమే కాకుండా అమాయకపు ప్రజలు ప్రాణాలు కూడా ప్రమాదంలో పోతాయని వారు పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై మోటర్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా న్యాయస్థానంలో హాజరు పరుస్తామని అన్నారు.

## డ్రాయింగ్ సృజనాత్మకత పెంపునకు దోహదం

స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్



**చంద్రగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

డ్రాయింగ్ పిల్లల్లోని సృజనాత్మకతను పెంపొందించడంలో చక్కగా దోహదపడుతుందని స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్ అన్నారు. స్థానిక స్వమాక్స్ కార్యాలయంలో ఆదివారం వివిధ గ్రామాలకు చెందిన 40 మంది విద్యార్థులకు కాలిగ్రఫీ, డ్రాయింగ్ విభాగాలలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాయింగ్ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాదని, అది వ్యక్తి ఆలోచనలను వ్యక్తపరిచే అద్భుత సాధనమన్నారు. ప్రతి విద్యార్థి డ్రాయింగ్ కొరకు కొంత సమయాన్ని కేటాయించుకోవడం ద్వారా ఏకాగ్రత, సృజనాత్మకత, ఆత్మవిశ్వాస ం పెంపొందించుకోగలరని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్వమాక్స్ సిబ్బంది హరికృష్ణ, అంజప్ప పిల్లలకు డ్రాయింగ్ విషయంలో ప్రాథమిక అంశాలను వివరించారు. కాలిగ్రఫి ద్వారా అందమైన చేతి వ్రాతను ఏవిధంగా అభివృద్ధి చేసుకోవచ్చనే అంశాలను వివరించారు. అదేవిధంగా గౌరవ అతిధి చంద్రముని డ్రాయింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ ఉపాధ్యాయులు ఊహ, అనిత, సుచిత్ర, అఖిల, స్వమాక్స్ డైరెక్టర్స్ జగదీశ్వరి, ఫరీదా, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో సాయిసుధ హాస్పిటల్స్

ముంగిలిపట్టులో ఉచిత నేత్ర,ఎముకలు వైద్య శిబిరం




**చంద్రగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

సాయిసుధా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ నేత్రవైద్య నిపుణులు డాక్టర్ సుధారాణి సామాజిక సేవలో భాగంగా పేదలకు ఉచిత వైద్యసేవలు అందించారు. మండల పరిధిలోని ముంగిలిపట్టులో ఆదివారం సాయిసుధా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, ఎముకలు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తనవంతు సేవలందించడంలో ఎల్లప్పుడూ అందుబాటులో వుంటున్న డాక్టర్ సుధారాణి ముంగిలిపట్టులో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపు 100 మందికి పైగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా సాయిసుధా హాస్పిటల్స్ అధినేత ఆర్థోపెడిక్ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ సుకుమార్ విశిష్ట సేవలందిస్తున్న నేపథ్యంలో ఫిజియో థెరపిస్టు డాక్టర్ సునీత ప్రజలకు ఎముకలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. నేత్రపరీక్షలు చేయించుకున్న రోగులకు, ఎముకల పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి చూపు తగ్గిన కొంత మందికి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశారు. ఇందులో నేత్ర శస్త్ర చికిత్స లకు 10 మందిని ఎంపిక చేశారు. వీరికి ఎన్టీఆర్ వైద్యసేవ కార్డుతో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ సుధారాణి మాజంలోని అట్టడుగు వర్గాలకు, సమాజంలో విశిష్ట సేవలం దించే మీడియా ప్రతినిధులకు దాతృత్వ సేవలందించడంలో అందుబాటులో వుంటున్నారు. సాయిసుధ హాస్పిటల్ నందు ఆర్థోపెడిక్ విభాగంలో డాక్టర్ సుకుమార్ పర్యవేక్షణ మరో ఇద్దరు అనుభవజ్ఞులైన సర్జన్లు, డాక్టర్ సుధారాణి పర్యవేక్షణలో నేత్ర వైద్య నిపుణులతో పాటు అనుభవజ్ఞులైన గైనకాలజిస్ట్, న్యూరో సర్జన్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్‌లతో రోగులకు నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నట్లు వెళ్ళడించారు. ఈ కార్యక్రమంలో సాయిసుధా మేనేజర్ శ్రీరంజిని, విశ్వనాథ్, సతీష్, బింధు, ముంగిలి పట్టు చిరంజీవి నాయుడు, రాము, బాబు నాయుడు, సతీష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి కేరాఫ్ అడ్రెస్ వైసిపి

–టిడిపి ఇన్‌ఛార్జి జెబి



**తిరుపతి, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అవినీతికి కేరాఫ్ లాంటి మీ పార్టీ,నువ్వు...నీతి న్యాయం, ధర్మం, అభివృద్ధి గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందని వైసిపినేత భూమన కరుణాకర్ రెడ్డిపై టిడిపి ఇన్‌ఛార్జి జెబి శ్రీనివాస్ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక మాట్లాడటం శోచనీయమన్నారు. అవినీతికి రారాజుగా మీ నాయకుడు ప్రపంచంలో పేరుందని అన్నారు. మీడియాలో ప్రచారం కోసం అబద్దాలు చెప్పాల్సిన అవసరం లేదని హితవు చేశారు.

# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**వడమాలపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు పార్లమెంట్‌తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలం బుట్టిరెడ్డి కండ్రిగ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పెన్షన్లు, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని తెలిపారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనంజయ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దాముయాదవ్, ప్రధాన కార్యదర్శి శివరాయల్, సింగిల్‌విండో చైర్మన్ కుమార్, నాయకులు పరందామరెడ్డి, ఉమాపతిరావు, వెంకటయ్య, దూర్వాసులు, షణ్ముగం, దేవనాయుడు, వెంకటేష్, ఉమాపతి, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లిరెడ్డి, గురు, అదేయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్లకు నేడు చివరి గడువు

**తిరుపతి విద్య, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఈఏపీసెట్-2026 తొలి విడత కౌన్సిలింగ్ ప్రక్రియలో కీలకమైన వెబ్ ఆప్షన్ల నమోదుకు సోమవారం చివరి గడువు అని రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ప్రకటించింది. ఇప్పటివరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయని అభ్యర్థులు గడువు ముగిసేలోపు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సు లను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. చివరి రోజు సర్వర్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే ఆప్షన్లు నమోదు చేసి, వాటిని సేవ్ చేసి లాక్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల అభిరుచి, ర్యాంకు, రిజర్వేషన్, అందుబాటులో ఉన్న సీట్ల ఆధారంగా సీట్ల కేటాయింపు జరగనుంది. ఇప్పటికే నమోదు చేసిన వెబ్ ఆప్షన్లలో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఆగస్టు 4న ప్రత్యేక అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభ్యర్థులు తమ ప్రాధాన్యతలను మరోసారి పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవచ్చని పేర్కొన్నారు.వెబ్ ఆప్షన్ల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆగస్టు 9న తొలి విడత సీట్ల కేటాయింపు ఫలితాలను విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 10 నుంచి 15వ తేదీ మధ్య కేటాయించిన కళాశాలలో ఆన్‌లైన్ స్వీయ నివేదిక సమర్పించడంతో పాటు సంబంధిత కళాశాలలో ప్రత్యక్షంగా హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులోగా రిపోర్టు చేయని అభ్యర్థులు కేటాయించిన సీటును కోల్పోయే అవకాశం ఉన్నందున షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటించాలని సాంకేతిక విద్యామండలి అధికారులు స్పష్టం చేశారు.

## ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఆగస్టు 5న స్పాట్ అడ్మిషన్లు

ఆగస్టు 4 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ..

**తిరుపతి విద్య, ఆగస్టు 2 ప్రభాతవార్త**



రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు పాలీసెట్-2026 స్పాట్ అడ్మిషన్లను తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఆగస్టు 5న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ) డా. ఎస్. శ్రీనివాసులు తెలిపారు. పాలీసెట్ తొలి, రెండో విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.స్పాట్ అడ్మిషన్ పొందదలచిన అభ్యర్థులు కళాశాల కార్యాలయంలో లభించే దరఖాస్తు ఫారాన్ని తీసుకుని పూర్తిగా నింపి, అవసరమైన ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో కలిసి ఆగస్టు 4 సాయంత్రం 4 గంటలలోపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులో దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు మాత్రమే ఆగస్టు 5 ఉదయం 9.30 గంటలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.అడ్మిషన్ సమయంలో ఏపీ పాలీసెట్-2026 హాల్ టికెట్, ర్యాంక్ కార్డు (వర్తిస్తే), ఎస్ఎస్సీ మార్కుల మెమో, ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు లేదా నివాస ధృవీకరణ, నాన్ లోకల్ అభ్యర్థులకు నివాస ధృవీకరణ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ (వర్తిస్తే) తదితర ఒరిజినల్ ధృవపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. ఒరిజినల్ ధృవపత్రాలు లేని వారికి ప్రవేశం కల్పించబోమన్నారు.స్పాట్ అడ్మిషన్ ఫీజుగా పాలీసెట్ అర్హులైన ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.700, అర్హత లేనివారు రూ.1,100, ఎస్సీ, ఎస్టీ అర్హులు రూ.250, అర్హత లేనివారు రూ.350 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వీటితో పాటు ప్రతి అభ్యర్థి రూ.4,700 ట్యూషన్ ఫీజును కూడా అడ్మిషన్ సమయంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. ఎస్. శ్రీనివాసులు సూచించారు

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే వికసిత భారతం సాధ్యం

వెటర్నరీ లో సంకల్ప్ అభియాన్ అవగాహన కార్యక్రమం




**తిరుపతి విద్య, ఆగస్టు 2 ప్రభాతవార్త**

వికసిత భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల డీన్ డా. వైకుంఠరావు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత భారతం కోసం మాదకద్రవ్య రహిత యువత - సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తిరుపతిలోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. వైకుంఠరావు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, మాదకద్రవ్యాల వ్యసనం వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాల నిర్మూలనలో సామాజిక బాధ్యతతో ముందుండి అవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అసోసియేట్ డీన్ డా. జగపతి రామయ్య మాట్లాడుతూ, మంచి అలవాట్లు అలవరుచుకుని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని కోరారు. వికసిత భారత లక్ష్య సాధనకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే బలమైన పునాది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ప్లకార్డులతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. వై. మురళీధర్, డా. రమ్య, డా. సుష్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. రాంబాబు నాయక్, డా. స్రవంతి, డా. చైతన్యతో పాటు కళాశాల అధ్యాపకులు, విభాగాధిపతులు, పీజీ విద్యార్థులు, బీవీఎస్సీ అండ్ ఏహెచ్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనాలు జోరు - మండల ప్రజలు బేజారు

**విజయపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త:**



మండల పరిధిలో తరచూ సాగు, తాగునీటి బోరు బావుల విద్యుత్ మోటార్లకు అమర్చిన స్టార్టర్లు, రాగి కేబుల్ వైర్లు చోరీలు జరగడంతో మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని ఎల్లసముద్రం, పన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గల ఆలపాకం కండ్రిగ, అత్తి మంబాకం, తదితర ప్రాంతా ల్లో ఏడుగురి వ్యవసాయ బోరు బావుల మోటార్లకు అమర్చిన స్టార్టర్లు రాగి కేబుల్ వైర్లు దొంగతనం జరగగా మాధవరం పంచాయతీ పరిధి లోని లక్కరాజు మిట్ట గ్రామ ప్రజల మంచినీటి సరఫరాకు బోరు మోటార్‌కు బిగించిన స్టార్టర్,కేబుల్ వైర్లు దుండగులు తీసుకెళ్లారు. దీంతో ఆ గ్రామ ప్రజలు తాగునీటికి పలు ఇబ్బందులు పడ్డారని సంబం ధిత పంచాయతీ కార్యదర్శి డేనియల్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎంపీ డీవోకు సమాచారం అందించారు.ఇదే మండలంలో నెల క్రితం శ్రీహరి పురం ప్రాంతాల్లో కూడా సుమారు 14 మంది రైతుల మోటార్ల వద్ద కూడా స్టార్టర్లు కేబుల్ వైర్లు దొంగ తనం జరిగినట్లు తెలిసింది. పోలీసులు నిఘా పెంచి దొంగతనాలను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి



**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్ట్ 03 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

## అలనాటి విద్యార్థుల ఆత్మీయ కలయక

-చెర్లోపల్లి హైస్కూల్లో 1985-86లో పది చదివిన విద్యార్థులు



**తిరుపతిరూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

చెర్లోపల్లి జడ్పి హైస్కూల్లో 1985-86లో పది చదివిన పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అందరూ ఓ మామిడి తోటలో కలుసుకున్నారు. చెర్లోపల్లి హై స్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక స్నేహ బంధాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తూ, స్నేహితుల దినోత్సవాన్ని నిజమైన అర్థాన్ని చాటి చెప్పింది. ఈ కలయికలో స్నేహితులందరూ ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏడాది స్నేహితుల దినోత్సవం నాడు ఇలా కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికలో గుత్తా కోటేశ్వరనాయుడు మాట్లాడుతూ జీవితంలో కుటుంబం తర్వాత అత్యంత ముఖ్యమైన సంబంధం స్నేహమని, ఇది నమ్మకం, సహకారం, ఆనందానికి ప్రతీక అన్నారు. స్నేహితులతో గడిపే సమయం ఒత్తిడిని తగ్గించి, ఆనందాన్ని పెంచుతుందన్నారు. స్నేహంలో స్థాయి, ధనం, వయస్సు వంటి భేదాలు ఉండవని, కష్ట సమయాల్లో తోడుగా నిలిచే బలం స్నేహితులే అన్నారు. మంచి స్నేహితులు సరైన మార్గాన్ని చూపుతారని, సమూహంగా కలుసుకోవడం ద్వారా సామాజిక బంధాలు బలపడతాయన్నారు. అనంతరం తమ గురువు త్యాగరాజును సత్కరించి, పాదపూజ నిర్వహించారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం పంచుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మునీశ్వరరెడ్డి, జానకిరామిరెడ్డి, ఉమా మహేశ్వరరెడ్డి, మునికృష్ణారెడ్డి, సి.మురళీనాయుడు, శ్రీదేవి, హేమలత, జ్యోతి, కృష్ణవేణి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## అవిలాల దళితులపై దాడి కలకలం

-మాజీ సర్పంచ్‌పై దాడి ఘటనకు నిరసనగా ధర్నా




**తిరుపతిరూరల్, ఆగస్టు02 ప్రభాతవార్త:**

అవిలాల మాజీ సర్పంచ్ వెంకటరమణపై జరిగిన భౌతిక దాడి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనను ఖండిస్తూ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, దళిత సంఘాల నేతలతో కలిసి ఆదివారం తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. శానప్పకు నీటిని సరఫరా చేసే బోరు మోటరును యధావిధిగా కొనసాగించి, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ దళితులపై దాడులు సహించబోమని హెచ్చరించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డియస్పీని కలిసి దళితులపై భౌతిక దాడులు చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి, పార్టీ నాయకులు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, చిలమంద మునికృష్ణ, అజయ్‌కుమార్, అవిలాలలోకనాథరెడ్డి, రాజేంద్ర, నల్ల బాబు, వాసు, సాయిరాయల్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తు మారియమ్మ అమ్మతల్లికి ప్రత్యేక పూజలు



**విజయపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

విజయపురం మండలంలోని కాళికాపురం గ్రామంలో గ్రామదేవత ముత్తు మారియమ్మ తల్లి దేవాలయంలో ఆడిమాసం పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామానికి చెందిన దేవాలయం నిర్వాహకులు, ఉభయ దాతలు రామకృష్ణమనాయుడు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పుష్పాలతో అలంకరించి, పూర్ణకుంభాలు సమర్పించి అంబలి పోసి ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పలు గ్రామాల్లో గ్రామదేవతలకు ఆయా గ్రామస్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదా లను పంచిపెట్టారు.

## పాఠశాలల మూసివేతపై మరో ఉద్యమం తప్పదు



**తిరుపతి విద్య, ఆగస్టు 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో దశ ఉద్యమాన్ని చేపడతామని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భగత్ రవి హెచ్చరించారు.ఆదివారం ఎస్వీయూ ప్రకాశం భవనంలోని ఎకనామిక్స్ గ్యాలరీలో జరిగిన ఎస్ఎఫ్ఎస్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంతో ప్రభుత్వ విద్య బలహీనపడుతోందని, ప్రైవేటీకరణ పెరిగి పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, లా కళాశాలలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, మెస్ ఛార్జీలను రూ.3 వేలకు పెంచాలని, పీజీ రెండో సంవత్సరం విద్యార్థులకు ప్రాజెక్టు కోసం రూ.10 వేల స్టైఫండ్ ఇవ్వాలని ప్లీనరీలో తీర్మానించారు.ఈ సమావేశంలో సీఐటీయూ నగర కార్యదర్శి డాక్టర్ మాధవ్, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న శ్రీ చెంగాళమ్మకు శాకాంబరి అలంకారం



సూళ్లూరుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఆషాడ మాస బహుళ అష్టమిని పురస్కరించుకొని తెలుగు, తమిళభక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాళ మాత పరమేశ్వరి దేవికి ఈ నెల ఆరో తేదీ గురువారం శాకాంబరి అలంకారాన్ని చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి ప్రసన్న లక్ష్మి ఆదివారం తెలిపారు. శ్రీ చెంగాళమ్మ దేవస్థానంలో ఆషాడ మాస ఉత్సవాలను జూలై 27వ తేదీన అత్యంత ఘనంగా ప్రారంభించినట్లు చెప్పారు. నూట ఎనిమిది కలశాలను అమ్మణ్ణి సన్నిధిలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ పారిశ్రామిక కొండెపాటి గంగా ప్రసాద్, కోమలి దంపతుల దాతృత్వంతో గురుపౌర్ణిమ సందర్భంగా శ్రీ చెంగాళమ్మకు కన్నుల పండుగ కలశాభిషేకాన్ని నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఆషాడ మాసం చివరి వారంలో ఉత్సవాల ముగింపులో భాగంగా అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన శాకాంబరి అలంకారాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ఈ అలంకారానికి వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించినట్లు చెప్పారు. ఈ అలంకారంలో సామాన్య భక్తులను భాగస్వాములు చేయాలన్న సంకల్పంతో మూడురకాల కూరగాయలు రెండు రకాల పండ్లు ఈ నెల 4వ తేదీ సాయంత్రంలోపు దేవస్థానం సిబ్బందికి చేర్చాలని ప్రసన్న లక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు హరికుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## టిడిపి ఇంటింటి ప్రచారం



నాయుడుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త: మున్సిపాలిటీలోని టీచర్స్ కాలనీలో ఆదివారం తెలుగు దేశం పార్టీ నాయకులు అరిగొండ జయరామ్, రేవతి దంపతులు ఆధ్వర్యంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా టీచర్స్ కాలనీలో తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు రేవతి ఇంటింటా ప్రచారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు అరిగొండ జయరామ్, రేవతి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రెండు వేల పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవపై పూర్వపు విద్యార్థులు దృష్టి సారించాలి

**- యువరాజు వి సర్వజ్ఞ కుమార యాచేంద్ర**



వెంకటగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త: ప్రజాసేవపై పూర్వ విద్యార్థులు దృష్టి సారించాలని వెంకటగిరి యువరాజు వెలుగోటి సర్వజ్ఞ కుమార యాచేంద్ర తెలిపారు. ఆర్యం ఉన్నత పాఠశాల లో పదో తరగతి 1999 – 2000 సంవత్సరంలో చదివిన పూర్వపు విద్యార్థులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు విద్యార్థుల కలయిక శుభ పరిణామం తెలిపారు. అందులో కలిసి సంఘ సేవ చేయాలని నిర్ణయించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఇంకా ప్రజాసేవపై అందరూ దృష్టి సారించాలని తెలిపారు. తిరుపతి స్పర్శ హాస్పిటల్ హరిబాబు, కృష్ణకుమార్, భాను తేజ, దివ్య యాదవ్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లభ దాస్, బాబీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సౌర రంగం అభివృద్ధికి...సిడ్నీతో తిరుపతి ఐఐటి ఒప్పందం



శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త: రాష్ట్రంలో సౌర తయారీ రంగాన్ని అభివృద్ధి పరిచే క్రమంలో తిరుపతి ఐఐటి ఒక అడుగు ముందుకు వేసింది. ఆదివారం సిడ్నీ, కోఈఈటీలతో త్రైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారాలోకేష్ సమక్షంలో ఈ ఒప్పదం కుదుర్చుకున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం కుదరిన ఒప్పందం తిరుపతి ఐఐటి ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఉన్న యూనివర్శిటి ఆఫ్ న్యూ సౌత్ వెల్స్, విశాఖపట్టణంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్‌లతో అవగహన ఒప్పందంపై సంతకాలు చేసారు. తిరుపతి ఐఐటి డైరెక్టర్ డాక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ చొరవతో ప్రగతి పథంలో అడుగులేస్తుంది. ప్రపంచ చరిత్రలో స్థానం సాధించుటకు కృషి చేస్తుంది. ఈ ఒప్పందంకు సంబంధించి డైరెక్టర్ వివరిస్తూ సౌర ఫోటోవోల్టాయిక్ తయారి రీసైక్లింగ్, సర్క్యూలారీటి రంగాలలో పరిశోధన, విద్య, కార్మిక శక్తి, అభివృద్ధి, పారిశ్రామిక భాగస్వామ్యం పెపొందించుకునే లక్ష్యంతో తిరుపతి ఐఐటి సౌర తయారిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయటానికి అవకాశాలను అన్వేషించుటకు ఈ అవగాహన ఒప్పందం మూడు సంస్థలకు ఒక చట్రాన్ని స్థాపిస్తుందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ సంస్థల సహకారంతో ఏర్పడిన కోఈట్ ఈ కార్యక్రమాలకు నిధులు, పరిశ్రమ, ప్రభుత్వ అనుసంధానం, పరిపాలనా మద్దతును సమన్వయం చేస్తుందని వివరించారు. సిడ్నీ విద్యా మరియు వృత్తి శిక్షణా కార్యక్రమాలను రూపొందించి అందిస్తుందని వివరించారు. సోలార్ సెల్ తయారి విశ్వసనీయత ఇంజనిరింగ్‌లో తన పరిశోధనా నైపుణ్యాన్ని అందిస్తుందని వివరించారు. ఈ కేంద్రాన్ని నిలబెట్టడానికి తిరుపతి ఐఐటి విద్యా మౌళిక సదుపాయాలు అధ్యాపకులు, పరిశోధనా సహారాన్ని అందిస్తుందని సత్యనారాయణ వివరించారు. ఈ ఒప్పందం మీద సంతకాలు చేసిన వారిలో సిఓఈటీఈటీ తరఫున చీఫ్‌జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి, తిరుపతి ఐఐటి డైరెక్టర్ కెఎస్ సత్యనారాయణ సిడ్నీ ప్రొవైస్ ఛాన్సలర్ ఇంటర్నేషనల్ ప్రొఫెసర్ లిజా జాంబర్లాన్ తిరుపతి ఐఐటి డీన్ ప్రొఫెసర్ అరుణ్‌కె.తంగిరాల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

## రోడ్డు ప్రమాదంలో కంటైనర్ డ్రైవర్ మృతి!



పెళ్లకూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త: నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారిపై చిల్లకూరు సమీపంలో ఉన్న ఫ్లైఓవర్‌పై నాయుడుపేట వైపు వెళుతున్న కంటైనర్ లారీ గుర్తు తెలియని వాహనంను వెనక వైపు ఢీకొన్న ప్రమాదంలో కంటైనర్ డ్రైవర్ మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో చెన్నైకి చెందిన అరూల్ (30) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్ళగా అరూల్ అనే వ్యక్తి చెన్నై నుండి కడపకు వాహనాల విడిభాగాలను కంటైనర్ లారీలో తరలించి అక్కడ అన్లోడ్ చేసిన అనంతరం తిరిగి చెన్నైకి బయలుదేరి వెళుతున్న సమయంలో చిల్లకూరు సమీపానికి రాగానే ముందు వెళుతున్న గుర్తు తెలియని వాహనంను ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని స్థానికుల కథనం. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది గాయపడిన అరూల్‌ను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పెళ్లకూరు ఎస్సై ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పూడేరులో టీడీపీ నాయకులు ఇంటింట ప్రచారం



నాయుడుపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు యూనిట్ ఇన్చార్జ్ కట్టా వెంకటరమణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పాలేల అంకయ్యలు ఆదివారం నాయుడుపేట మండలంలోని పూడేరు పంచాయతీ స్నేహపురి కాలనీలో తెలుగుదేశం పార్టీ ఇంటింట ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు కట్టా వెంకటరమణారెడ్డి, పాలెల అంకయ్య స్థానిక నాయకులతో కలిసి పూడేరు పంచాయతీ స్నేహపురి కాలనీలో పర్యటించారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల సహకారంతో, ఎమ్మెల్యే మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తల వెంకటేష్, బత్తల కృష్ణయ్య, పారిచర్ల శ్రీనివాసులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గూడూరు-వెంకటగిరి రోడ్డు పనులు



బాలాయపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న గూడూరు- వెంకటగిరి రోడ్డు పను లను కాంట్రాక్టర్ ఎట్టకేలకు మొదలు పెట్టాడు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ రోడ్డు పనులు చేయాలని అధికారులు, కాంట్రాక్టర్లకు పలుసార్లు హెచ్చరించారు. పనులు చేయకపోతే బ్లాక్ లిస్టులో పెడతా నని కూడా ఎమ్మెల్యే కాంట్రాక్టర్కు తెలిపారు. 8 సంవత్సరాలుగా గూడూరు వెంకటగిరి రోడ్డు ప్రమాణంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అడుగడుగునా రోడ్డు గుంటలు భయంగా ఉండడంతో ద్విచక్ర వాహనం కూడా వెళ్లేందుకు కష్టంగా ఉందని ప్రయాణికులు వాపోయారు. అయితే కాంట్రాక్టర్ కొద్ది రోజులు రోడ్డు పనిచేసే మరలా వదిలేస్తున్నట్లు ప్రయాణికులు వాపోతున్నారు. ఈ సారైనా రోడ్డుపల్లెలో పూర్తిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## గంజాయి వినియోగ, విక్రయ, రవాణా నిర్మూలనకు

**- 112 టోల్ ఫ్రీ ద్వారా సమాచారం అందించండి**
**- తిరుచానూరు, నాయుడుపేట ప్రాంతాల్లో డ్రగ్స్ రాపిడ్ టెస్ట్ నిర్వహణ**
**- తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు**




తిరుపతి క్రైమ్, ఆగస్టు 2 ప్రభాతవార్త: గంజాయి విక్రయించిన, రవాణా చేసిన, వినియోగించినా వారిపై వెంటనే పోలీసులకు 112 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారాన్ని ఇవ్వాలని తిరుపతి ఎస్పి సుబ్బారాయుడు జిల్లా ప్రజలకు సూచించారు. సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. తద్వారా గంజాయి రహిత జిల్లాగా రూపొందించాలని అన్నారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో అధికారుల ఆధ్వర్యంలో డ్రగ్స్ రాపిడ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ప్రాంతంలో సీఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సి బ్బంది ర్యాపిడ్ డ్రగ్ (క్యానబినాయిడ్స్) పరీక్షలు నిర్వహించారు. అనుమానితులపై పరీక్షలు నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతర తనిఖీలు కొనసాగిస్తున్నారు. అదే విధంగా పిచ్చాటూరు ప్రాంతంలో మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, మహిళలపై జరిగే నేరాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీసులు వివరించారు. అలాగే నాయుడుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మనేకూరు ఎన్‌టీఆర్ కాలనీలో వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన 14 మంది కార్మికులకు ర్యాపిడ్ డ్రగ్ (క్యానబినాయిడ్స్) పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నాయుడుపేట ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతో తిరుపతి జిల్లాను నేర రహిత, మాదకద్రవ్యాల రహిత, సురక్షిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

## మద్యం షాపులు తొలగించాలని ధర్నా, ర్యాలీ




రేణిగుంట, ఆగస్టు 2 ప్రభాతవార్త: రేణిగుంట పట్టణ నడిబొడ్డులో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని ఐద్వా నాయకులు రేణిగుంట పట్టణం నందు ఆదివారం పంచాయతీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ర్యాలీ, ధర్నా చేశారు. రేణిగుంట పట్టణం నందు రెండు మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశం నందు ఐద్వా మహిళలుతో కలిసి స్థానిక మహిళలు వెంటనే మద్యం షాపులు ఎత్తివేయాలని తీర్మానం చేశారు. పంచాయతీ కార్యాలయం నుండి మద్యం షాప్ వరకు ర్యాలీ నిర్వహించి ఓ మద్యం షాప్ ముందు ధర్నా చేసి తమ నిరసనను వ్యక్తపరిచారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తక్షణం జోక్యం చేసుకొని మద్యం షాపులు తొలగించేలా చర్య చేపట్టాలని కోరారు. మద్యం షాపులను తొలగించకపోతే నిరవధిక నిరాహార దీక్షలతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేపడతామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, మండల అధ్యక్షురాలు బి. భారతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డాక్టర్ సాయి లక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు సత్యశ్రీ, వేణుగోపాలపురం కార్యదర్శి అమ్ములు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు మల్లేశ్వరి, ఆటో యూనియన్ నాయకులు దీపా, హేమనాథ్, బిల్డింగ్ యూనియన్ కార్యదర్శి రాజశేఖర్, టిడిపి మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, రేవతి, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మావతి, సంఘమిత్ర యూనియన్ మనీలా, ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రసాద్, గిరిజన ఉద్యోగ సంఘం కార్యదర్శి రమణ, గిరిజన సంఘం నాయకురాలు సులోచన, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ, సీపీఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కె. హరినాథ్, స్థానిక మహిళలు పద్మమ్మ, లత, కస్తూరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో పలువురు ప్రముఖులు



కాణిపాకం, ఆగస్టు 2 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా దర్శంచుకున్నారు. ఈమేరకు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, తిరుమల తిరుపతి దేవస్థానం సీఎస్ఓ మురళీకృష్ణ, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు అడ్మిన్ ఎస్పీ రాజశేఖర్‌రాజు, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ ఛైర్మన్ కోలా ఆనంద్‌లు వేర్వేరుగా ఆదివారం కుటుంబ సమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయఏఈఓ ధనపాల్, సూపరెండెంట్ వాసు, కోదండపాణి, స్థానిక ఎస్సై నరసింహులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి, వేదపండితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం ఆడికృత్తికకు ముస్తాబు





కార్వేటినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త: కార్వేటినగరం స్కంధపుష్కరిణికి సమీపంలోని కొమరగిరి గుట్టపై వెలసియున్న శ్రీవళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు సరవేగంతో ముస్తాబు చేస్తున్నారు. 4వ తేదీన అంకురార్పణం, 5న భరణి, 6,7,8న ఆడికృతిక కావడి చెల్లింపు జరుగును. 6వ తేదీన పద్మసరస్సు గిరిజనులు, 7న తూర్పుశివాలయ గిరిజనులు, 8న చిన్నతోపు గిరిజనులు స్వామివార్లకు సారె కార్యక్రమం జరుగును. అలాగే 6,7,8 తేదీలలో స్కంధపుష్కరిణిలో వైభవంగా వేలాదిమంది భక్తుల నడుమ తెప్పోత్సవ కార్యక్రమం జరుగును. ఆడికృతిక ఉత్సవానికి పలు మండలాల నుంచి అధికసంఖ్యలో కావళ్ళు చెల్లింపు కార్యక్రమం జరుగును. ఆలయ పరిశరాల శుభ్రత, విద్యుద్దీపాల అలంకరణ, నీటి సౌకర్యం, అన్నదాన కార్యక్రమాలు, తెప్పోత్సవాల ఏర్పాటుకు సిద్ధం చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యం.కృష్ణనాయక్, ఆలయచైర్మన్ రామిశెట్టి రాజశేఖర్‌లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యాచరణ: సి.కె.కార్తికేయన్




పుత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త : మండల, గ్రామ స్థాయి కమిటీల నియామకం ద్వారా నగరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని ఆ పార్టీ నగరి నియోజకవర్గ సమన్వయకర్త సి.కె.కార్తికేయన్ అన్నారు. పుత్తూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నగరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామ స్థాయి నుంచి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని క్యాడర్‌కు సూచించారు. మండల, గ్రామ స్థాయి కమిటీలను త్వరలో నియమిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయమై చర్చించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగరి పట్టణ, రూరల్ విభాగాల అధ్యక్షులు అల్లా బక్ష్, కుమార్, డిసిసి ఉపాధ్యక్షుడు కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దివాకర్, లీగల్ సెల్ సభ్యుడు భాగ్యరాజు, వడమాలపేట మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకుడు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గసముద్రంలో ఘనంగా మహాభారత ఉత్సవాలు

**-దుర్యోధన వధ...భక్తి శ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం**



తిరుపతిరూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలోని శ్రీద్రౌపది సమేత ధర్మరాజులస్వామి ఆలయంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా కొనసాగాయి. ఉత్సవాలలో భాగంగా ఉదయం నిర్వహించిన దుర్యోధన వధ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పీలేరు ప్రాంతానికి చెందిన శ్రీవెంకటేశ్వర నాట్య కళా మండలి కళాకారులు ఈ ఘట్టాన్ని నాట్యరూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. భీముడి వేషధారణలో నవీన్‌కుమార్‌రెడ్డి దుర్యోధన పాత్రలో సుబ్రమణ్యం తమ నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మట్టి ప్రతిమపై పద్యాలు, సంభాషణలు, ఉత్సాహ భరిత గీతాలతో సాగిన ప్రదర్శనలో చివరగా భీముడు గదతో దుర్యోధనుడిని సంహరించే ఘట్టం భావోద్వేగ భరితంగా సాగింది. మధ్యాహ్నం అగ్నిగుండ ప్రవేశానికి సిద్ధమైన భక్తులు ఆలయంలో కంకణాలు ధరించి, వేప మండలు చేత పట్టుకుని సంప్రదాయ నిష్టలతో పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఏడు బావుల వద్ద పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం రాత్రి అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు వైసిపి ఇన్‌చార్జి విజయానందరెడ్డి, ఆలయ ధర్మకర్త మిట్టపల్లి ప్రసాదరెడ్డి పెద్దఎత్తు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## శివయ్య సన్నిధిలో సంకటహర చతుర్థి



శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం అంజంజి వినాయక ఆలయం వద్ద భక్తి శ్రద్దలతో సంకటహర చతుర్థి హోమాలు, పూజలు నిర్వహించారు. ప్రతి నెల నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయం సంప్రదాయ బద్ధంగా అంజంజి వినాయకుని ఆలయం వద్ద ఆలయ అర్చకులు ఎస్ఎంకె శ్రీనివాసులు గురుకుల్ పర్యవేక్షణలో సంకటహరచతుర్థి హోమాలను ఏర్పాటు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన కొట్టె సాయి, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి, ఆలయ డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలు హాజరు కాగా సంకల్పం నిర్వహించారు. గతంలో ఆలయమే నిర్వహించే ఈ సంకటహర చతుర్థిని నేడు సేవగా నిర్వహిస్తున్నారు. దాంతో ప్రతి నెల ఉభయదారులుంటున్నారు.

## కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం

**గాలి జీవరత్నంనాయుడు**



పుత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త : రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో నమ్మకం సాధించామని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు అన్నారు. మునిసిపాలిటీ యూనిట్ ఇన్‌ఛార్జ్ రావిళ్ల మాధవనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం మునిసిపాలిటీలోని 22వ వార్డు ఆరేటమ్మ కాలనీలో 78, 79, 80వ పోలింగ్ బూత్‌ల పరిధిలో కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల మేరకు ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా, అన్న క్యాంటీన్ల వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3 CTR 5:3 CTR 5.qxd 8/2/2026 10:41 PM Page 1



# తిరుపతి డివిజన్

## వెనుక తిరుగుతూ స్వర్ణముఖిలో బోల్తా పడ్డ కారు



### సమయస్ఫూర్తితో దూకేసిన డ్రైవర్

శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంవల్ల వచ్చిన వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేసుకునే నేపథ్యంలో ఆదివారం గుంటూరుకు చెందిన యాత్రికుల కారును డ్రైవర్ వెనుక తిప్పె ప్రమాదంలో స్వర్ణముఖి నదిలో బోల్తా పడింది.అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో దూకేయటంతో ప్రమాదం త్రుటిలో తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి.గుంటూరుకు చెందిన కోటేశ్వరరావు(70) తన కుటుంబసభ్యులతో ద్వైవ దర్శనానికి వచ్చారు. ఆయనతో పాటు ఆయన భార్య హైమావతి(65), వారితో పాటు స్వాతి(35) హితేషా(9),పవన్ తేజ(5)లు బయలు దేరారు. వారు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం వద్ద దింపి కారుపార్కింగ్ కోసం వెళ్లిన డ్రైవర్ బెల్లం కొండ శ్రీధర్(40) స్వర్ణముఖి ఆనకట్ట మీద వెనక్కు తిప్పుకునే క్రమంలో అదుపుతప్పి స్వర్ణముఖి నదిలో సుమారు 30అడుగుల లోతులో పడిపోయింది.దాంతో చుట్టుపక్కల వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో దూకేయటంతో పెద్ద ప్రమాదం తప్పింది.అయితే దూకేయటంతో శ్రీధర్‌కు 108లో శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రికి పంపారు.ఆతని కాలుకు గాయమైనట్లు ధృవీకరించారు. ప్రమాదం జరిగిన వెంటనే హోంగార్డు వెంకటేష్ అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆతని చొరవను పలువురు ప్రసంశించారు.

## ఏర్పేడు రూపు రేఖలు మార్చేసిన కూటమి



ఏర్పేడు,ఆగస్టు 2 ప్రభాతవార్త

రెండేళ్ల పరిపాలనా కాలంలో ఏర్పేడు మండల రూపురేఖలను మార్చేసామని మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజునాయుడు సారధ్యంలో ఇంటింటికి తెలుగుదేశం, ఇంటింటికి సుదీర్ఘ కార్యక్రమా లనునిర్వహించారు. ఆదివారం మండలంలోని కృష్ణం పల్లి, అమందూరు,నవ్వనేరి గ్రామాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జడ్పీ వైకాపా పాలనలో మండలాన్ని దోచుకున్నారని దామకున్నారని నేడు కూటమి ప్రభుత్వం ప్రగతియే లక్ష్యంగా సాగుతుందన్నారు. నాడు గోపాల కృష్ణారెడ్డి పరిశ్రమలను తీసుకురావటం శ్రీకారం చుట్టారు.నేడు సుధీర్‌రెడ్డి మండలాన్ని అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్నారు. నిరుపేదల ప్రజల సమస్యలను తీర్చటంలో సుధీర్‌రెడ్డి చొరవ వర్ణించనలవి కాదన్నారు. నేడు ప్రపంచ ప్రసిద్ధ చెందిన విద్యాసంస్థలు కూటమి నాయకుల చలవే అన్నారు.ఈ కార్యక్రమాల్లో పేరం ధనంజయులునాయుడు,మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డి వారి గురువారెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నైనారు పొన్నారావు, మోహన్‌నాయుడు,రాఘవేంద్రనాయుడు,రవినాయుడు,మునిరాజాయాదవ్, చంద్ర, గుణ,నవీన్, సుబ్రమణ్యం రెడ్డి, జయచంద్రారెడ్డి, సుబ్రమణ్యం కె కె మనోహర్‌నాయుడులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లిలో గుర్రప్ప స్వామి పొంగళ్ల మహోత్సవం

తిరుపతి హెల్త్, ఆగస్టు 2, ప్రభాతవార్త



ఆదివారం శెట్టిపల్లి గ్రామంలోని యాదవ కుటుంబాలన్నీ ఏకమై చెరువు వద్ద ఉన్న ప్రసిద్ధ గుర్రప్ప స్వామి చెట్టు వద్దకు చేరుకొని భక్తిశ్రద్ధలతో గుర్రప్ప స్వామికి పొంగళ్లు పెట్టి, ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా నిష్ఠతో పొంగళ్లను సిద్ధం చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, గ్రామ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ సంఘం పెద్దలు మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలం నుండి వస్తున్న ఈ దివ్యమైన ఆచార వ్యవహారాలను, సంస్కృతిని నేటి తరం పిల్లలు కూడా కాపాడుకోవాలని, అలాగే గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు. మన మూలాలను, కట్టుబాట్లను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామంలోని యాదవ కుటుంబాల మహిళలు, యువకులు,పెద్దలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డబ్బులు కోసమే తమపై తప్పుడు ఆరోపణలు

– కార్తికేయ ఓనర్స్ అసోసియేషన్

తిరుపతి హెల్త్, ఆగస్టు 2, ప్రభాతవార్త



తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ పంచాయతీలో జరిగిన బోరు స్థల వివాదంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ డబ్బులు డిమాండ్ చేశారని ఇవ్వక పోవడంతో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కార్తికేయ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము సర్వేనెంబర్ 145 లో చట్టబద్ధంగానే ఇల్లులు నిర్మించుకుంటున్నామని అసోసియేషన్ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ భూములో ఇల్లు నిర్మించుకుంటూ ఉంటే మాజీ సర్పంచ్ వారి కుటుంబ సభ్యులు అక్కడకు వచ్చి రాద్ధాంతం చేశారని, ఒకవేళ ఏదైనా ప్రజా అవసరాల కొరకు ఉన్న భూమిని కబ్జా చేసి నిర్మిస్తే ఉంటే దానికి సంబంధించి పంచాయతీ కార్యాలయం వద్దనుండి, కలెక్టర్ కార్యాలయం వద్దనుండి ధర్నా నిర్వహించాలని, కాలనీని అతను తన స్వార్థ ప్రయోజనాల కొరకు కార్తికేయ అసోసియేషన్ సభ్యులను ఇబ్బంది పెట్టారని వారు ఆరోపించారు.

## వాళ్లు వాళ్లు కొట్టుకొని మా మీద ఆరోపణలా?

– అవిలాల గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబశివరావు



తిరుపతి హెల్త్, ఆగస్టు 2, ప్రభాతవార్త

అవిలాల బోరు స్థలం వివాదంలో వైసీపీ వాళ్ళు కొట్టుకొని తెలుగుదేశం పార్టీ పైన బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని అవిలాల గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబశివరావు అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అవిలాల బోరు విషయంలో టిడిపి పార్టీకి, స్థానిక నాయకులకు, ఎటువంటి సంబంధం లేదని కూటమి ప్రభుత్వ నాయకులు అన్నారు. అవిలాల బోరు స్థల విషయంలో జరిగిన సంఘటనపై ఒకే పార్టీకి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు మధ్య బోరు స్థల వివాదం అయిందని దానికి టిడిపి నాయకులు పైన బురద చల్లడం పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కురకాల్వ సుధాకర్, బిజెపి నాయకులు శ్రీధర్, వైస్ సర్పంచ్ కవిత, రాజగోపాల్, టిడిపి నాయకులు రామరాజు, సుబ్రహ్మణ్యం, ఉదయగిరి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో చిన్నారి: ఆదుకున్న హెల్పింగ్ హ్యాండ్స్



శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

కష్టాల్లో ఉన్న బాధితులను, దివ్యాంగులను ఆదుకొనుటలో హెల్పింగ్‌హ్యాండ్స్ తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు ఇబ్బందులో ఉండటం గమనించి ఆదుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని కర్నాల వీధికి చెందిన హరీష్, అర్చన దంపతుల కుమారుడు ..దీక్షిత్ (3 )సంవత్సరాలుఈ చిన్నారికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వైద్యులు ఈ నెల 4వ తేదీన చెన్నైలోని కంచి కామకోటి చైల్డ్ ట్రస్ట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ ఖర్చులు ఎక్కువగా ఉండటంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబానికి అండగా హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాషా ఆదివారం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మునీర్ భాషా మాట్లాడుతూ, మేము చేసిన ఈ సహాయం అంతా చిల్డ్రన్స్ ఫ్యాన్సీ షాప్..కు వచ్చే కస్టమర్ల సహకారంతోనే సాధ్యమైంది" అని తెలిపారు. ఆర్థిక సహాయం అందుకున్న హరీష్, అర్చన దంపతులు హెల్పింగ్ హాండ్స్ సంస్థకు, దాతల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ..హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు న్యాయవాది గరికపాటి రమేష్ బాబు, కోళ్లూరు హరినాయుడు, సుధా ల్యాబ్ హబీబ్ చిల్డ్రన్స్ ఫ్యాన్సీ సిబ్బందిపాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఎన్డీయే పాలన..

యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం, దేశ ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటివి చేపడుతూ, స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఎన్డీయే కూటమి పాలన అందిస్తోందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇంటింటికి తెలుగుదేశం పార్టీఖి కార్యక్రమంలో భాగంగా, రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క రెండేళ్ళ నమ్మకమైన పాలనాకాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆదివారం 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణంలోని స్థానిక 21 వ వార్డు, 52 వ బూత్, ఇందిరా నగర్ లోని ప్రజల వద్దకు వెళ్ళి కరపత్రాలను అందించినట్లు వివరించారు.వయో భారంతో బాధపడుతున్న ఆర్తులకు అండగా నిలిచి, అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ప్రతీ నెలా ఒకటో తేదీన ఠంచన్ గా అందిస్తూ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి కొత్త అర్థం చెబుతోందని, రెండేళ్ల సుపరిపాలనలో సుమారు రూ.67 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల జీవితాల్లో కొండంత ఆనందాన్ని నింపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమ పాలనలో కొత్త చరిత్ర సృష్టించిందని కొనియాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం, పాస్టర్ల సేవలకు గుర్తింపుగా 8,427 మందికి నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తూ, అన్ని వర్గాల సంక్షేమమే తన లక్ష్యమని మరోసారి నిరూపించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, ఐటిడి శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఖాదర్, 52 వ బూత్ కన్వీనర్ గాజుల భగత్, తిరుపతి పార్లమెంటు నాయకులు సుబ్రహ్మణ్యం, జహీర్ అహ్మద్, ముజీబ్, సంపత్, సురేష్, తెలుగు మహిళా నాయకురాలు కె.విజయ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న శ్రీకాళహస్తి నేతలు..



శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా కాంగ్రెస్ సమావేశం ఆదివారం జరిగింది.ఈ సమావేశంలో శ్రీకాళహస్తి నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని,అటువంటి దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ కోరుకుంటున్నారని,రాబోవు రోజులు కాంగ్రెస్ పార్టీ వేనని ప్రతి ఒకరు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని తెలిపారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని,నేడు కాంగ్రెస్ పార్టీ నీ చూస్తుంటే పూర్వ వైభవం అత్యంత త్వరలోనే రాబోతుందని,అందరం సమష్టి కృషి తో పార్టీ నీ ప్రజలలోకి తీసుకుపోవడానికి ప్రతి ఒకరం సైనికుల వల్లే పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు,ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ కార్యదర్శి భాస్కర్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా,లోకనాదం,గురుమూర్తి, జిల్లా కార్యదర్శి ఇళయరాజా,గోపి,జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాయకుల ఫయాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరి,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు సునీల్ రెడ్డి, సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్,రమేష్,లోకేష్,దొరస్వామి రెడ్డి,రాజేంద్ర,మహిళా నాయకురాలు శ్వేత,చాముండేశ్వరి, సుజాత, బాబు, అరుణ్, చరణ్, చందు, ఆసిఫ్, సాయి, నాగరాజు, మహేష్,తిరుమలై, షణ్ముగం, జిల్లా నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 'కమల వికాసం" ధ్యేయంగా మండల సమావేశాలు..



శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

గ్రామీణ స్థాయి నుంచి బిజెపి బలోపేతం చేయటానికి జాతీయ నాయకుల ఆదేశాలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ అన్నారు. ఈ మేరకు గత రెండు రోజులుగా బిజెపి సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం బి ఎన్ కండ్రిగ బీజేపీ మండల పదాధికార్ల సమావేశం మండల అధ్యక్షులు గురునాధం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యాతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్ర స్థాయిలో అభివృద్ధిపరచి, ప్రతి పోలింగ్ బూత్ నందు వోటింగ్ శాతం పెంచాలి. అదేవిధంగా నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి పౌరునికి చేరే విధంగా బీజేపీ కార్యకర్త పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి.ఎన్. కండ్రిగ మండల ఇంచార్జి కోలా ఆనంద్, మండల అధ్యక్షులు గురునాధం, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞాశ్రీ, జనరల్ సెక్రటరీ అంకమ్మ, మాజీ అధ్యక్షులు హరి రెడ్డి, ప్రధానకార్యదర్శి శరవణ, గుత్తి త్యాగరాజు, మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మరాజుల ఆలయ బ్రహ్మోత్సవాల ఆదాయం రూ॥ 10లక్షలు



కార్వేటినగరం ,ఆగస్టు 2 ప్రభాతవార్త:

కార్వేటినగరంలోని శ్రీద్రౌపదీదేవి సమేత శ్రీధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు రూ॥ 10లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధ్యక్షులు రవియాదవ్ తెలిపారు.2026వ సంవత్సరం జమాఖర్చుల వివరాలు. కంకణాల ద్వారా 660న500=రూ॥3,30,000లు,హుండీలు,చదివింపుల ద్వారా రూ॥624 96లు,విరాళాలు,ఉభయదారులు కట్టడం ద్వారా రూ॥6,20,027లు,మొత్తం ఆదాయం రూ॥10,12, 523లు.ఈ ఏడాది బ్రహ్మోత్సవాల ఖర్చులు రూ॥7,40,441లు,మిగులు రూ॥2,72. 082.2026వ సంవత్సరం మిగులు రూ॥2,72,082లు,2025వ సంవత్సరం మిగులు రూ॥2,95, 000లు,మొత్తం రూ॥5,67,082లు వున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రేండేళ్ళ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం



పుత్తూరురూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:

రెండేళ్ళ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం, నమ్మకం సాధించుకున్నామని పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచన మేరకు నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు ఆదివారం పుత్తూరు మున్సిపాలిటీ యూనిట్ ఇన్‌చార్జి రావిళ్ళ మాధవనాయుడు ఆధ్వర్యంలో 78,79, 80వ బూత్‌ల పరిధిలో పుత్తూరు మున్సిపాలిటీలోని 22వ వార్డు ఆరేటమ్మ కాలనీలోరెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందించారు. కార్యక్రమంలో పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, జనసేన నగరి ఇన్‌చార్జి మెరుపుల మహేష్, 78వ బూత్ ఇన్‌చార్జి,ఏఎస్ కన్నన్, ఏఎంసీ డైరెక్టర్ కె.ఉమాశంకర్‌రెడ్డి, నాధముని, గోపి ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సన్నిధిలో స్విమ్స్ డైరెక్టర్

శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతా వార్త



శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి దివ్య దర్శనార్థం స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డా. ఆర్.వి. కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం శ్రీకాళహస్తి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయ వాది, శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు వడకలూరి మస్తానయ్య వారికి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్.వి. కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో రాహుకేతు సర్పదోష నివారణ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనాలు అందించగా, వడకలూరి మస్తానయ్య స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలను భక్తిపూర్వకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, రవికుమార్,పిఆర్ఓ రవి, నెల్లూరు జగదీష్,దేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## మార్పు కోసం - చలో ఢిల్లీ మహా ర్యాలీని జయప్రదం చేయాలి.

సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి



శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శ్రీకాళహస్తి నియోజకవర్గ ముఖ్యుల సమావేశం శ్రీకాళహస్తి పట్టణంలో వై.ఎస్.మణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ, దేశంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కార్మిక–రైతు వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం వంటి సమస్యలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న "చలో ఢిల్లీ – మార్పు కోసం" మహా ర్యాలీని చారిత్రాత్మక విజయంగా నిలపాలని పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగే కీలక కార్యక్రమమని తెలిపారు. సమావేశం అనంతరం "చలో ఢిల్లీ" గోడపత్రికలను ఆవిష్కరించారు.ఆగస్టు 6 నుంచి 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "మార్పు కోసం పాదయాత్రలు" శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పాదయాత్రల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, కత్తి రవి, గోపి, వై.ఎస్. మనీ, సర్దార్ శివ, శ్రీనివాసులు, మల్లికార్జున, కార్తీక్, కోగిలి. మునిచందు, బాను, రమేష్, మీరాన్ బాషా, రాజయ్య, బాలాజీ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాలని తీర్మానించారు.

## స్నేహబంధం ఎంత మధురమో . . .

భరద్వాజ తీర్థంలో స్నేహపు బంధాన్ని చాటిన వాకర్స్..



శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా భరద్వాజ వాకర్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో భరద్వాజ తీర్థం లో ఆదివారం స్నేహితుల దినోత్సవ సంబరాలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఆదివారం ఇక్కడ సంబరాలు చోటు చేసుకున్నాయి.ప్రతి రోజూ ఉదయం వేళ భరద్వాజ తీర్థంలో సుమారు 50 మంది పట్టణానికి చెందిన వారు వాకింగ్ చేస్తున్నారు. అసోసియేషన్ సభ్యులు కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహం అంటే కేవలం మాటలు కాదు, కష్టసుఖాల్లో తోడుగా నిలిచే బంధం అని సభ్యులు గుర్తు చేసుకున్నారు. స్నేహం యొక్క విలువలు, గొప్పతనాన్ని స్మరించుకుంటూ ఈ ప్రత్యేక రోజును ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు వయసుతో సంబంధం లేకుండాపెద్దలు, సమవయస్కులు, చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి రోజు వాకింగ్ ద్వారా ఏర్పడిన స్నేహ బంధం ఒక పండుగలా మారింది. అందరూ కలిసి ఫోటోలు దిగి, సరదాగా గడిపారు. స్నేహితుల దినోత్సవ వేడుకలతో పాటు వాకింగ్ వల్ల కలిగే ప్రయోజనాల..పై సభ్యులు చర్చించారు. రోజూ 30 నిమిషాలు వాకింగ్ చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ వంటి సమస్యలు అదుపులో ఉంటాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఒకరికొకరు అనుభవాలను పంచుకున్నారు. "ఆరోగ్యంగా ఉంటేనే స్నేహాన్ని ఎక్కువ కాలం ఆస్వాదించగలం" అనే సందేశాన్ని ఈ సందర్భంగా ఇచ్చారు.

31CTR6:31CTR6.qxd 8/2/2026 11:13 PM Page 1



# బ్రహ్మోత్సవాల విజయవంతంకు ఉభయదారులు సహకరించాలి

## -ప్రశాంతంగా ఉభయదారుల సమావేశం



ఉభయదారుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఈఓ

కాణిపాకం, ఆగస్టు 2 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగనున్న 2026 స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ ఉభయదారులు సహకరించాలని ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు అన్నారు. సెప్టెంబర్ 14 నుండి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆదివారం స్థానిక మణికంతేశ్వరాలయంలో ఆలయ ఉభయదారుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న వినాయకచవితితో ప్రారంభమయ్యే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4న జరిగే తెప్పోత్సవంతో ముగుస్తుందన్నారు. ఈమేరకు సెప్టెంరబ 14న వినాయకచవితితో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 23న జరిగే ధ్వజావరోహణంతో ముగుస్తుందన్నారు. అలాగే 24న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు అక్టోబర్ 4న జరిగే తెప్పోత్సవంతో ముగుస్తుందన్నారు. ఈమేరకు ఈబ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు. ఉత్సవాలను గతంలో వలె సంప్రదాయరీతిలో దిగ్విజయంగా నిర్వహించేందుకు ఉభయదారులు సహకరించాలని ఛైర్మన్, ఈఓలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు ఉభయదారుల అభిప్రాయం మేరకు సెప్టెంబర్ 26న జరగాల్సిన పుష్పపల్లకి వాహన సేవను అక్టోబర్ 3వ తేదీకి, 3న జరగాల్సిన విమానోత్సవంను సెప్టెంబర్ 16వ తేదీకి మార్పు చేశారు. అలాగే ఆలయంలో స్వామివారి దర్శనాల్లో ఆలయ ఉభయదారులకు ప్రాధాన్యత నివ్వాలని ఆలయ అభివృద్ధి కోసం భూములిచ్చిన రైతులకు దేవస్థానంలో తగు న్యాయం చేయాలని వారు కోరారు. ఈసందర్భంగా ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉభయదారులు ప్రతి రోజూ స్వామివారికి నిర్వహించే అభిషేకంకు ఒక సమయంను కేటాయించాలని ఆలయ అధికారులు ఉభయదారులకు సూచించారు. అదేవిధంగా ఆలయంలో వివిధ సేవలను మొత్తం ఆన్లైన్లఓ టిక్కెట్‌లను ఇస్తుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఉభయదారులు తెలిపారు. ఈనేపథ్యంలో టిక్కెట్‌లను 30 శాతం ఆఫ్‌లైన్ ద్వారా ఇవ్వాలని వారు సూచించడంతో దీనిపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్ళి తగు చర్యలు తీసుకుంటామని ఈఓ పెంచల కిషోర్ హామీ ఇచ్చారు. ఈసమావేశంలో ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్‌పర్సన్ శివశంకరి, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణిస్వామి, స్థానిక మాజీ సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ ఏఈవోలు ప్రసాద్, ధనపాల్ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, ఆలయ మాజీ ఛైర్మన్ జగన్నాథరెడ్డి, మాజీ ఎంపీపీ రవిప్రసాద్, మాజీ సర్పంచ్‌లు మధుసూధన్‌రావు, గోపీనాథన్‌లతో పాటు ఆలయ ఉభయదారులు పాల్గొన్నారు.

# సంకల్ప సిద్ధి వినాయక ఆలయంలో సంకటహార చతుర్థి పూజలు





తిరుపతి, ఆగస్టు 2 ప్రభాతవార్త:

తిరుపతి వినాయక సాగర్‌లోని సంకల్ప సిద్ధి వినాయకుని ఆలయంలో ఆదివారం సంకటహార చతుర్థి పర్వదినం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విఘ్నాలను తొలగించి, భక్తుల సంకల్పాలను సఫలం చేసే విఘ్నేశ్వరుని అనుగ్రహం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల బాధలను నివారించి శ్రేయస్సు ప్రసాదించే దివ్యమైన పర్వదినంగా ఈ చతుర్థికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సందర్భంగా స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్ర అభిషేకాలు నిర్వహించి, సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, మహా నైవేద్య సమర్పణలు జరిపి భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను భక్తిపూర్వకంగా వితరణ చేశారు ఉభయదారులుగా సత్యనారాయణ రెడ్డి అనురాధ దంపతులు వ్యవహరించారు . ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు సురేష్ స్వామి, ఆలయ ధర్మకర్త కొండేచంగా రెడ్డి, కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మిథున్ సాయి, చంద్రశేఖర్ రెడ్డి, ఇందిరా, విగ్రహాల కళ్యాణి, సిద్ధమ్మ, వాసు, ప్రసాద్, శాంతిప్రియ, రత్నజ, కినీశా రెడ్డి, తన్విష్, మాధురి, తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు..

# ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

## వ్యక్తి దుర్మరణం



కెవిబిపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని కొండల్లో ఆధవరం సమీపంలోని కరపారెడ్డి గుంట వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొని ఆదివారం మధ్యాహ్నం వ్యక్తి దుర్మరణం చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఆదివారం నాడు శ్రీకాళహస్తి నుంచి కొండల్లో ఆధవరం కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నంబర్ ఏపీ392 ఎదురుగా వస్తున్నటువంటి ద్విచక్ర వాహనం స్ప్లెండర్ ప్లస్ నంబర్ ఏపీ 03తీతి 6588 నంబర్ గల మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న ఏర్పేడు మండలం పెనుమల్ల గ్రామం వాసి అయిన మోటారు సైక్లిస్టు పెమ్మగారి సెల్వకుమార్ సెంట్రింగ్ మేస్త్రి అను వ్యక్తి మృతి చెందడం జరిగింది. సెల్వ కుమార్ కొండల్లో ఆధవరం గ్రామంలో జరుగుతున్నటువంటి తన బంధువుల తలనీలాలు కార్యక్రమానికి హాజరయ్యి తన స్వగ్రామానికి తిరిగి ఆదవరం నుండి తిరిగి వెళుతుండగా రాగిగుంట ఆదవారం గ్రామాల మధ్యలో ఉన్న అడవి ప్రాంతంలో కరపారెడ్డి గుంట వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు అయినటువంటి సెల్వ కుమార్ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బంధువులు మరియు స్థానికులు వెనువెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేయటంతో అంబులెన్స్ హుటాహుటిన వచ్చి శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ డాక్టర్లు సెల్వ కుమార్ పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించడం జరిగింది. మృతి చెందిన సెల్వకుమార్ సెంట్రింగ్ మేస్త్రిగా పనిచేస్తూ తన జీవనాన్ని సాగిస్తున్నాడని అతనికి భార్య కృష్ణవేణి, ఒక బీటెక్ చదివే కుమారుడు కలిగి ఉన్నారని చెప్పడం జరిగిం ద

# ఆటోలో పోగొట్టుకున్న బంగారు, వెండిని యజమానికి అప్పగింత

## - కమాండ్ కంట్రోల్ అప్రమత్తతతో గంటలోపు స్వాధీనం



తిరుపతి క్రైమ్, ఆగస్టు 2, ప్రభాతవార్త :

పోగొట్టుకున్న బంగారు, వెండి ఆభరణాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ సహకారంతో బాధితురాలికి సురక్షితంగా తిరుపతి వెస్ట్ పోలీసులు అప్పగించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి వేగంగా దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ సమాచారం మేరకు గుత్తివారిపల్లికి చెందిన పి.మల్లేశ్వరి తన కోడలిని చికిత్స నిమిత్తం ప్రసూతి ఆసుపత్రిలో చేర్పించి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో పొరపాటున తన హ్యాండ్ బ్యాగ్‌ను ఆటోరిక్షాలో మర్చిపోయారు. అనంతరం వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ, ఆ బ్యాగ్‌లో ఒక బంగారు గొలుసు, ఒక జత బంగారు చెవిపోగులు (మొత్తం సుమారు 20 గ్రాములు), ఒక జత వెండి కాలి గొలుసులు (సుమారు 15 గ్రాములు) ఉన్నట్లు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే వెస్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు స్పందించి తిరుపతి కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ బృందంతో సమన్వయం చేసుకుని పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక విశ్లేషణ ద్వారా ఏపి03టిఎల్0926 నంబర్ గల ఆటో రిక్షాను గుర్తించి, దాని డ్రైవర్ భావజాన్ను సంప్రదించారు. ఆటోలో పరిశీలించగా హ్యాండ్‌బ్యాగ్ యథాతథంగా ఉన్నట్లు నిర్ధారించుకుని వెంటనే వెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎస్ఐ ఆటో డ్రైవర్ నుంచి హ్యాండ్‌బ్యాగ్‌ను స్వీకరించి, అందులోని బంగారు, వెండి ఆభరణాలను ధృవీకరించి ఎలాంటి నష్టం లేకుండా ఫిర్యాదుదారులు పి. మల్లేశ్వరికి సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ పోగొట్టుకున్న విలువైన ఆభరణాలను అత్యంత వేగంగా గుర్తించి తిరిగి అందించిన తిరుపతి జిల్లా పోలీసు శాఖకు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ బృందానికి, వెస్ట్ పోలీస్ స్టేషన్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి



తిరుపతి, ఆగస్టు 2 ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు 8977716661 నంబర్‌కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చు. సోమవారం ఉదయం 10 గంటల నుండి నుంచి మధ్యాహ్నం 12.30 గంటలవరకు "డయల్ యువర్ సిఎండి" కార్యక్రమాన్ని ఎస్పీడీసీఎల్ నిర్వహించనుంది.

# ఏ వర్గానికి ఎంపిపి కుర్చీ!

యాదమరి, ఆగస్టు 2 ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుండటంతో యామదరి మండల పరిషత్ అధ్యక్ష కుర్చీ ఈ వర్గానికి రిజర్వ్ చేస్తారనే విషయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 65 మండలాలు వుండటం, ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లా విడిపోయి కొత్తగా ఏర్పడిన అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి కొన్ని మండలాలు కలవడంతో ప్రస్తుతం వున్న చిత్తూరు జిల్లా పూర్తిగా కుదించుకుపోయింది. ప్రస్తుతం వున్న చిత్తూరు జిల్లాలో కేవలం 27 మండలాలు మాత్రమే వుండటం, ఎంపిపి స్థానాలకు జిల్లా స్థాయిలోనే రిజర్వేషన్లు ఖరారు కావాల్సి వుండటంతో ప్రస్తుతం జరుగనున్న జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికల్లో యాదమరి మండల ఎంపిపి స్థానం ఏ వర్గానికి రిజర్వ్ అవుతుందనే విషయంపై అన్ని వర్గాలు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. యాదమరి మండల ఎంపిపిగా ప్రస్తుతం ఎస్సీ జనరల్ వర్గానికి కేటాయించడంతో వైకాపాకు చెందిన సురేష్‌కుమార్ ఎంపిపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దానికి ముందు ఎంపిపి కుర్చీ ఓసి మహిళలకు రిజర్వ్ కాగా ఈ కుర్చీపై బిసీ మహిళను కుర్చొబెట్టారు. దానికి ముందు ఎంపిపి కుర్చీ బిసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఎంపిపిగా సుందరమ్మ, దానికి ముందు ఎంపిపి కుర్చీ ఓసి జనరల్‌కు రిజర్వ్ కావడంతో ప్రస్తుత జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి ఎంపిపిగా వున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎంపిపి కుర్చీ బిసీ జనరల్ లేదా ఎస్సీ మహిళలకు రిజర్వ్ కావాల్సివుంది. ఒకవేళ ఈ సారి ఎంపిపి కుర్చీ ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయితే ఎంపిపి కావాలనుకునే మహిళ ప్రస్తుతం జరుగనున్న ఎంపిటీసీ ఎన్నికల్లో ఖరారైన రిజర్వేషన్ల మేరకు ఎస్సీ మహిళకు కేటాయించిన ఎంపిటీసీ స్థానం నుండి నామినేషన్ దాఖలు చేసి విజయం సాధించాల్సివుంటుంది. ఒకవేళ ఎంపిపి కుర్చీ బిసీ జనరల్‌కు కేటాయిస్తే ఎంపిటీసీ ఎన్నికల్లో బిసీ జనరల్ వర్గానికి కేటాయించిన స్థానం నుండి ఎంపిటీసీగా పోటీ చేసి విజయం సాధించాల్సివుంటుంది. ప్రస్తుతం మండలంలోని ఎంపిటీసీ స్థానాలకు సంబంధించి మాధవరం ఎస్సీ జనరల్, భూమిరెడ్డిపల్లి మహిళ జనరల్, యాదమరి బిసీ మహిళ, కీనాటంపల్లి ఎస్సీ మహిళ, 155 కమ్మపల్లి బిసీ జనరల్, పత్రపల్లి జనరల్ మహిళ, సిద్దారెడ్డిపల్లి జనరల్, భూమిరెడ్డిపల్లి బిసి జనరల్, 184 గొల్లపల్లి బిసీ మహిళ, 12 కమ్మపల్లి బిసీ జనరల్, మాదిరెడ్డిపల్లి బిసీ జనరల్, కొట్టాలం జనరల్, కోణాపల్లి ఎస్సీ మహిళకు రిజర్వ్ అయి వున్నాయి. ఈ క్రమంలో ఈ సారి రిజర్వేషన్లు ఎవరిని వరిస్తాయో! ఎంపిపి కుర్చీలో ఏ వర్గానికి చెందిన వారు ఆసీనులు అవుతారో! అని ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఫైనాన్స్ వ్యాపారి దారుణ హత్య

## నిందితుల కోసం పోలీసుల గాలింపు



కత్తిపోట్లకు గురైన శివను అంబులెన్స్‌లో తీసుకెళ్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి ఆగస్టు 2 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది కట్టపై గుర్తు తెలియని వ్యక్తుల కత్తిపోట్లుకు గురై పట్టణంలోని కొండమిట్ట ప్రాంతానికి శివ అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీకాళహస్తి అర్బన్ సిఐ వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. ఆదివారం రాత్రి స్వర్ణముఖి నది కట్ట వద్ద గుర్తు తెలియని వ్యక్తులు శివపై దాడి చేసి కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే తిరుపతిలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కానీ చికిత్స ఫలించక శివ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని ఫైనాన్స్ వ్యాపారి శివ సువర్ణముఖి నది కట్టపై దారుణ హత్య గురయ్యారని, అయితే దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. శివ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పట్టణంలో ఈ సంఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు ఈ సువర్ణముఖి నది కట్టపై గంజాయి మద్యం సేవించి యువకులు విచ్చలవిడిగా విహరిస్తుంటారని, అందులో భాగంగా శివ దారుణంగా కత్తిపోట్ల గురయ్యారని ఆయన తెలిపారు.

స్థానికుల ఆగ్రహం..

పట్టణంలోని స్వర్ణముఖి నది కట్టపై గంజాయి మద్యం సేవించి యువకుల విచ్చలవిడిగా తిరుగుతున్న పోలీసు యంత్రాంగం పట్టీపట్టనట్లు వ్యవహరించడంతోనే ఇంతటి దారుణం జరిగిందని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ యంత్రాంగం ఈ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఈ కట్టపై గంజాయి మద్యం సేవించి మహిళలపై, వృద్ధులపై అరాచకాలు జరిగాయని, అయినా పోలీసులు ఎందుకు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అధికారులు ఇక్కడ దృష్టి సారించినట్లయితే ఈ దారుణం జరిగేది కాదని వారు వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్ ,ఎస్పీ దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



తవణంపల్లె, ఆగస్టు 2 ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమమే ప్రభుతవ ద్యేయమని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండేళ్ళ కూటమి ప్రభుత్వం-ఇంటింట ప్రచార కార్యక్రమంను ఆదివారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అరగొండ గ్రామపంచాయతీ పరిధిలోని చారాల దళితవాడ, బిసీ కాలనీ గ్రామాల్లో నిర్వహించారు. అరగొంగ సింగ్‌విండో ఛైర్మన్ ఎ.రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈరెండు గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రెండేళ్ళ కూటమి ప్రభుత్వ హయాంలో పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అరగొంగ సింగ్‌విండో ఛైర్మన్ ఎ.రంజిత్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌నాయుడు, అర్ధగిరి ఆలయ ఛైర్మన్ రఘుపతి, నాయకులు వి.ప్రకాష్‌నాయుడు, సురేష్‌నాయుడులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కారులో "చక్కర్లు"!

## ఇదీ ఎంపిడిఓ బాగోతం



పూతలపట్టు, ఆగస్టు 2, ప్రభాతవార్త:

ప్రజలకు అందుబాటులో ఉండి వారికి లబ్ధిచేకూర్చాల్సిన పథకాలు గురించి అనుమానాలు నివృత్తి చేయాల్సిన మండల అభివృద్ధి అధికారి కారులో చక్కర్లు కొడుతూ కాలంవెల్లదీస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఆయన నిత్యం మండల ప్రజలకు చేరువకావాల్సిందిపోయి ఇష్టమొచ్చినపుడు హాజరవుతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయన మండలంలో ఫీల్డ్ పర్యటనల పేరుతో ప్రతి నెల సుమారు 35వేల రూపాయల వరకు కారు అలవెన్స్ తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతూన్నాయి. ప్రజాధనాన్ని వినియోగించే ప్రతి ఖర్చు పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలుసుకోవడానికి కార్యాలయానికి వస్తుంటారు. కార్యాలయం సిబ్బంది తీరుతోబాటు ఆ అధికారి తీరుపై జనం బావురుమంటున్నారు.

# 4 నుండి ఆనందగిరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు

## వైభవంగా నిర్వహించాలి: చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశం - అధికారులు, ఉభయదారులు, గ్రామస్తులతో ముందస్తు సమీక్షా సమావేశం

పాకాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

పాకాల మండలంలోని ఊట్లవారిపల్లి సమీపంలోని ఆనందగిరి (పాల్యం కొండ)పై వెలసిన శ్రీ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆలయ ఈవో యువరాణి, ఆలయ కమిటీ ఛైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు సంయుక్త అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ఉభయదారులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి బ్రహ్మోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై ఎమ్మెల్యే సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్థానికులు, అధికారుల నుంచి సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ఆలయ కమిటీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరిగే ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలను భక్తుల



విశ్వాసాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత 76వ ఆడికృత్తిక ఉత్సవాలను మొదటిసారి నిర్వహించగా, ఇప్పుడు మూడోసారి కూడా అదే స్థాయిలో అత్యంత వైభవంగా ఈ 78వ బ్రహ్మోత్సవాలను జరిపిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక విషయాల్లో ఎలాంటి రాజకీయం లేకుండా, ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఉత్సవాలను విజయవంతం చేస్తున్నామన్నారు.

**- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు**

వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. గతంలో ఎదురైన ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు ఒకవైపు వచ్చేందుకు, మరొకవైపు తిరిగి వెళ్లేందుకు ప్రత్యేక వన్‌వే మార్గాలను, పార్కింగ్ సౌకర్యాలను సిద్ధం చేశారు. భక్తులకు ఉచితంగా అందించే లడ్డూ ప్రసాదాల పంపిణీలో నాణ్యతా లోపం లేకుండా చూడాలని, ఉచిత అన్నదాన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పాకాల మండలంతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉత్సవాల ముఖ్యమైన రోజుల్లో ఎమ్మెల్యే స్వయంగా కొండపైనే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. వైద్య, విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, శానిటేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదనపు ఆర్టీసీ బస్సులు నడపడం, నిరంతర తాగునీటి సరఫరా, ప్రత్యేక వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించి ఈ బ్రహ్మోత్సవాలను ఘన విజయం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.